




గోవధపై నిబంధనలు అతిక్రమించొద్దు : ఎస్పీ



రాజమహేంద్రవరం,జూన్ 16(ఆంధ్రజ్యోతి): బక్రీద్ సందర్భంగా సోమవారం జిల్లాలో కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాట్లు చేశామని, మతసా మరస్యానికి భంగం కలిగించే విధంగా ఎవరు ప్రవర్తించినా కఠిన చర్యలు తప్పవని ఎస్పీ జగదీశ్ హెచ్చరించారు. శాంతి భద్రతల పరిరక్షణకు అందరూ సహకరించాలని కోరారు. ప్రశాంత వాతావరణంలో బక్రీద్ జరుపుకోవాలన్నారు.రెచ్చగొట్టే ప్రసంగాలు చేసినా, సోషల్ మీడియాలో అసభ్యకర పోస్టులు పెట్టినా చట్ట ప్రకారం చర్యలకు ఉపక్రమిస్తామని చెప్పారు. జంతువుల అక్రమ రవాణా, గోవధ విషయంలో హైకోర్టు ఆదేశాలు, చట్టపరమైన నిబంధ నలను ఉల్లంఘించరాదన్నారు.ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను స్వీకరించి ఆయా చట్టాల ప్రకారం చర్యలు తీసుకోవడానికి డీఎస్పీ(క్రైమ్స్) కె.శ్రీనివాస మూర్తిని నోడల్ అధికారిగా నియమించామన్నారు. గోవధ, పశువుల అక్రమ రవాణా సమాచారం తెలిసిన వారు పోలీస్ కంట్రోల్ రూం వాట్సాప్ నెం 91548 80083, డయల్ 112/100, నోడల్ అధికారి ఫోన్ నెం 9490760844కి వివరాలు తెలియజేయవచ్చని ఎస్పీ పేర్కొన్నారు. ముస్లిం సోదర సోదరీమ ణులకు బక్రీద్ శుభాకాంక్షలు తెలుపుతున్నామన్నారు.

మీ సేవలు అందక ఇక్కట్లు

రాజమహేంద్రవరం రూరల్, జూన్ 16: జిల్లా వ్యాప్తంగా ఉన్న మీ సేవల్లో పౌరసేవలు నిలిచిపోయాయి. మీ సేవల్లో సాఫ్ట్‌వేర్ లాగిన్ సమస్యలతో గత 20 రోజులుగా నిర్వాహకులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వివిధ రకాల సేవలకు ఆన్‌లైన్ అప్లికేషన్లకు వెసులుబాటు ఇచ్చినట్టే ఇచ్చి వాటికి సంబంధించిన నగదు జమ చేసేలోగా మళ్లీ కట్ అవుతుంది. దీంతో ప్రజలకు సేవలు అందడంలేదు. కొన్ని సచివాలయాల్లో మాత్రమే సేవల ందుతున్నాయి. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ఉన్న మీ సేవ కేంద్రాల్లో ఇబ్బందులు తలెత్తుతున్నాయి.సమస్యలను పరిష్కరిస్తే విద్యార్థులకు అందించాల్సిన సర్టిఫికెట్లు,ఆన్‌లైన్ సేవలకు ఇబ్బంది ఉండదని నిర్వాహకులు చెబుతున్నారు.



పిడుగుపడి మృతిచెందిన గేదెలు



గాలులకు లేచిపోయిన చెట్టు

ఈదురుగాలుల బీభత్సం

గోపాలపురం,జూన్ 16: రుతుపవనాలు వచ్చినా భానుడు ప్రతాపం మాత్రం తగ్గలేదు..అడపాదడపా వానలు వచ్చినా పెద్దగా ప్రభావం చూపడంలేదు. ఆదివారం మధ్యాహ్నం ఈదురుగాలులు, ఉరుములు మెరుపు లతో కూడిన వర్షం కురిసింది. ఆకాశం మేఘావృతమై బలమైన ఈదురు గాలులు వీయడంతో చెట్లు నేలకొరిగాయి. గోపాలపురం శివారు జాతీయ రహదారిపై భారీ చెట్లు విరిగిపోవడంతో సుమారు 2 గంటల సేపు ట్రాఫిక్ నిలిచిపోయింది.పోలీసులు విరిగిన చెట్లను జేసీబీ సాయంతో తొలగించడంతో వాహనాల రాకపోకలు సాగాయి. ఇదిలా ఉంటే ఉరుములు మెరుపులతో కూడిన వర్షం కారణంగా పిడుగుపాటుకు గురై టీసీ కాలనీకి చెందిన మరీదు వెంకటదుర్గాప్రసాద్‌కు చెందిన రెండు చూడు గేదెలు మృతిచెందాయి.

సత్యదేవుడి దేవేరికి వజ్ర కిరీటం 5

ఇక పోలవరం పరుగులు



ముస్తాబవుతున్న పోలవరం ప్రాజెక్టు ప్రాంతం.. ఏర్పాట్లను పరిశీలిస్తున్న అధికారులు



నేడు పోలవరం ప్రాజెక్టు సందర్శనకు చంద్రబాబు

- సీఎం హోదాలో తొలి పర్యటన
- ఉదయం 11.30 గంటలకు రాక
- సాయంత్రం 4 గంటల వరకూ ఇక్కడే
- ప్రాజెక్టులో అణువణువూ పరిశీలన
- నాడు 72 శాతం పనులు పూర్తి
- నేటికీ అక్కడే పోలవరం ప్రాజెక్టు
- వైసీపీ పాలనలో తీవ్ర నిర్లక్ష్యం
- బ్యారేజీగా మార్చిన వైనం

(రాజమహేంద్రవరం-ఆంధ్రజ్యోతి)

పోలవరం ప్రాజెక్టుకు మళ్లీ కళొచ్చింది. టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టడంతో గోదావరిపై నిర్మించే పోలవరం ప్రాజెక్టు నిర్మాణంపై అంచనాలు రెట్టింపయ్యాయి. గత ప్రభుత్వంలో సోమవారం పోలవారం అని ప్రతి సోమవారం పోలవరం ప్రాజెక్టు సందర్శించి చంద్రబాబు పరుగులు పెట్టించిన సంగతి తెలిసిందే. 2019 నాటికి ఆయన 72 శాతం ప్రాజెక్టు పనులు పూర్తిచేశారు. కానీ అప్పట్లో వైసీపీ అధికారంలోకి రావడంతో ప్రాజెక్టు చతికిలపడింది. దీనిని మళ్లీ గాడిలో పెట్టడానికి కూటమి ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడు బాధ్యతలు చేపట్టిన తర్వాత తొలి పర్యటనగా పోలవరం రానున్నారు.

నాడు ప్రాజెక్టు పనుల పరిస్థితి ఇదీ

పోలవరం ప్రాజెక్టుకు సంబంధించి స్పిల్‌వే పనులు పూర్తయ్యాయి. హెడ్‌వర్క్స్ పనులు 72.63 శాతం, కుడి ప్రధాన కాలువ పనులు 92.75 శాతం, ఎడమ ప్రధాన కాలువ పనులు 73.07 శాతం, భూసేకరణ, ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీ అమలు 22.55 శాతం మాత్రమే అయ్యాయి. స్పిల్‌వే రేడియల్ గేట్ల అమరిక పూర్తయింది. రెండు కాఫర్ డ్యామ్ పనులు సుమారుగా పూర్తయ్యాయి. ఈసీఆర్ఎఫ్ డ్యామ్‌కు సంబంధించి గతంలో డయాఫ్రంవాల్ నిర్మాణం పూర్తి చేశారు. మరమ్మతులు చేస్తున్నారు. స్పిల్ ఛానల్ పనులు 88 శాతం, అప్రోచ్ ఛానల్ పనులు 79 శాతం, పైలట్ ఛానల్ పనులు 48 శాతం, లెఫ్ట్ అండ్ రైట్ అనుసంధాన పనులు 68 శాతం పూర్తయ్యాయి. చంద్రబాబు రాకతో ప్రాజెక్టుతో పాటు అన్ని పనులు చకచకా పరుగులు తీయనున్నాయి. సీఎం చంద్రబాబు సోమవారం ఉదయం 11 గంటలకు వచ్చి సాయంత్రం 4 గంటల వరకూ ఇక్కడే ఉండనున్నారు.

చంద్రబాబు రాకతో ముస్తాబు...

ఇంతకాలం నిర్లక్ష్యానికి గురైన పోలవరం ప్రాజెక్టు ప్రాంతం చంద్రబాబు రాక సందర్భంగా మూడు రోజులుగా ముస్తాబవుతోంది. పోలవరం ప్రాజెక్టుకు చంద్రబాబు శంకుస్థాపన చేసిన శిలాఫలక స్థూపం వైసీపీ నిర్లక్ష్యం వల్ల తుప్పలతో నిండిపోయింది. దానిని శుభ్రం చేసి అధికారులు అందంగా తయారు చేశారు. స్పిల్‌వే దగ్గర నుంచి ఎగువ, దిగువ కాఫర్ డ్యామ్‌లు, డయాఫ్రంవాల్ నిర్మించిన గోదావరి ప్రాంతం, పవర్ ప్రాజెక్టు నిర్మిస్తున్న ప్రాంతాల్లో వాహనాల రాకపోకలకు వీలుగా దారి ఏర్పాటు చేసి టెంట్లు వేశారు.

ఐదేళ్లూ వైసీపీ ఏం చేసింది...

వైసీపీ ప్రభుత్వంలో ఐదేళ్లూ దిక్కూమొక్కూ లేకుండా ఈ ప్రాజెక్టు పడి ఉన్న సంగతి తెలిసిందే. ఇప్పటికే పూర్తయి నీటితో కళకళలాడవలసిన ప్రాజెక్టు పూర్తిగా నిర్లక్ష్యానికి గురైంది. అప్పట్లో చంద్రబాబు స్పిల్‌వే పనులు సుమారు పూర్తి చేసి గేటు కూడా పెట్టిన సంగతి తెలిసిందే. వైసీపీ ప్రభుత్వం వచ్చి ఆ పనిని మాత్రమే కొనసాగించి మిగతా వాటిని నిర్లక్ష్యం చేసింది. స్పిల్‌వే పూర్తయినా ప్రధాన కాలువలు పూర్తి కానందున కనీసం గ్రావిటీ ద్వారా కూడా స్పిల్‌వే నుంచి ప్రధాన కాలువలకు నీరు పంపే పరిస్థితి కూడా లేదు. ప్రధాన డ్యామ్ అయిన ఎర్త్‌కమ్ రాక్‌ఫిల్ డ్యామ్ (ఈసీఆర్ఎఫ్) పూర్తి చేసి కుడి ప్రధాన, ఎడమ ప్రధాన కాలువల పనులు పూర్తి చేసి వినియోగంలోకి తీసుకొస్తే ఈ ప్రాజెక్టుకు ఒక రూపు వచ్చేది. కానీ కేవలం బ్యారేజీలా తయారు చేశారు. వరద నీటిని కొంత ఆపి మళ్లీ సముద్రంలోకి వదలడానికి తప్ప ఎందుకూ కొరగాని ప్రాజెక్టుగా ఉండిపోయింది. 2019 ఎన్నికల ముందు టీడీపీ హయాం లో ప్రాజెక్టు పనులు చూడడానికి వేలాదిగా సందర్శకులు వచ్చేవారు. వందలాది యంత్రాలతో పనులు జరుగుతుం డేవి. ప్రజలు ఎంతో ఆనందపడేవారు. వైసీపీ ప్రభుత్వం కేవలం రెండు కాఫర్ డ్యామ్‌ల మధ్య ఇసుక ఫిల్లింగ్ ఓ మాదిరిగా చేస్తూ దానిని రెండు యంత్రాలతో వైబ్రో కాంపాక్షన్ చేసే పని మాత్రం కొంతవరకూ చేశారు. ఎగువ కాఫర్‌డ్యామ్ నిర్వహణ వదిలేయడం వల్ల ఎగువ కాఫర్ డ్యామ్ నుంచి లీకులు ఏర్పడ్డాయి. లీకవుతున్న నీటిని తోడి బిల్లులు చేసుకోవడానికే ప్రాధాన్యమిచ్చారు. ప్రధాన డ్యామ్ అయిన ఈసీఆర్ఎఫ్ డ్యామ్‌పూర్తయితేనే పోలవరం ప్రాజెక్టు రిజర్వాయరు నిర్మించినట్టు అవుతుంది. కానీ దీని నిర్మాణానికి గోదావరి నదిలో నిర్మించిన డయాఫ్రంవాల్ విషయంలో రాజకీయం చేశారు. 2022మేలో ఇక్కడ కావాలని గొయ్యిపెట్టి డయాఫ్రంవాల్ దెబ్బతిన్నట్టు రాజకీయం చేశారని కూడా విమర్శలు ఉన్నాయి. గోదావరికి అడ్డంగా ఎగువ కాఫర్ డ్యామ్‌ను ఉద్దేశపూర్వకంగా కొంత ఎత్తు పెంచడంతో ఫారెస్ట్‌లోని గ్రామాలు, పాపికొండలు ప్రాంతం బాగా మునిగిపోతుంది. పునవాసం కల్పించకుండా గత ప్రభుత్వం అనేక ముంపు గ్రామాల ప్రజలను ముప్పుతిప్పలు పెట్టింది. 2021కే పూర్తి కావలసిన ఈ ప్రాజెక్టు గత వైసీపీ ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల ఇప్పటికీ పూర్తి కాలేదు.

పర్యటన ఇలా...

ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సోమవారం ఉదయం 11 గంటలకు అమరావతి నుంచి హెలికాప్టర్‌లో బయలుదేరి 11.30 గంటలకు పోలవరం చేరుకుంటారు. 11.35 నుంచి 11.45 గంటల వరకు స్థానిక నాయకులు ఆయనకు స్వాగతం పలుకుతారు. 11.55కి హెలిపాడ్ వద్ద వ్యూ పాయింట్‌కు చేరుకుంటారు. గైడ్ బండ్, గ్యాప్-3, ఎగువ కాఫర్, గ్యాప్-1, గ్యాప్ -2, దిగువ కాఫర్ డ్యామ్, పవర్‌హౌస్ పనులను పరిశీలిస్తారు. 1.15 గంటలకు గెస్ట్‌హౌస్‌కు చేరుకుని మధ్యాహ్నం 2 గంటలకు లంచ్ చేస్తారు. అనంతరం 2.05 నుంచి 3.05 గంటల వరకు అధికారులతో ప్రాజెక్టుపనులపై సమీక్షిస్తారు. 3.10 గంటల నుంచి 3.40 గంటల వరకు విలేకరులతో మాట్లాడి 4 గంటలకు అమరావతి బయలుదేరతారు.





అధికారుల పరుగో..పరుగు

సీఎం చంద్రబాబు సోమవారం పోలవరం సందర్శనకు రానుండడంతో ఆదివారం పోలవరంలో అధికారులు సమీక్షించారు. అనంతరం పోలవరం ప్రాజెక్టును ఆసాంతం ఇలా పరిశీలించారు.

రెండో ప్లాట్‌ఫాం సిద్ధం

ఆదివారం నుంచి గూడ్స్ - 19న సీఆర్ఎస్ రాక

రాజమహేంద్రవరం, జూన్ 16 (ఆంధ్రజ్యోతి): రాజమహేంద్రవరం రైల్వే స్టేషన్‌లో రెండో ట్రాక్(రోడ్ నెం 2) సిద్ధమైంది. ఆదివారం నుంచి రైళ్ల రాకపోకలకు అనుమతిచ్చారు. అయితే ముందస్తు జాగ్రత్తగా గూడ్స్‌ని మాత్రమే నడుపుతున్నారు. రెండుమూడు రోజుల్లో ప్రయాణికుల రైళ్లను నడిపే అవకాశం ఉంది. గత నెలలో గూడ్స్ రైలు పట్టాలు తప్పడంతో డీఆర్ఎం బృందం వచ్చి పరిశీలించి ఈ ట్రాక్‌పై రైళ్ల రాకపోకలు నిలిపివేశారు. అప్పటి వరకూ ఉన్న ఒకటి, రెండు ట్రాక్‌లను పూర్తిగా తొలగించి కొత్తవి వేయాలని నిర్ణయించారు. ఈ మేరకు రెండో ప్లాట్ ఫాం ట్రాక్ మరమ్మతు పనులు 18వ తేదీ నుంచి మొదలుపెట్టి పటిష్టం చేశారు. ప్లాట్‌ఫాంపై కొత్త టైల్స్ వేశారు. మొదటి ట్రాక్(రోడ్ నెం 1) మరమ్మతుల నిమిత్తం రైళ్ల రాకపోకలను నిలిపివేసే అవకాశం ఉంది. రెండో ట్రాక్ పూర్తిగా అందుబాటులోకి రాకుండా మొదటి ట్రాక్‌పై పనులు మొదలుపెడితే ఇబ్బందులు తప్పకపోవచ్చు. ఈ అంశాన్ని పరిగణనలోకి తీసుకొని నిర్ణయం తీసుకోనున్నారు. కమిషనర్ ఆఫ్ రైల్వే సెక్యూరిటీ(సీఆర్ఎస్) మాధవి 19న రాజమండ్రి రానున్నారు. నిడదవోలు తదితర చోట్ల జరుగుతున్న ప్రాజెక్టులను పరిశీలిస్తారని తెలుస్తోంది. దీంతో స్థానిక రైల్వే అధికారులు అప్రమత్తమయ్యారు. సీఆర్ఎస్ రాక సందర్భంగా అవసరమైన ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు.



రెండో ప్లాట్‌ఫాంపై సిద్ధమైన ట్రాక్

తూర్పు అంతా.. ఉచితమే!



మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకంపై మల్లగుల్లాలు

- త్వరలోనే ఆరంభానికి సన్నాహాలు
- ఉమ్మడి జిల్లాలో 1200 బస్సులు
- ఉచితానికి సరిపోవని అంచనా
- కొత్త బస్సులు కొనాల్సిందే
- ఇతర రాష్ట్రాల్లో పరిశీలన
- ఆర్టీసీ సంఘాల ఆనందం

సామర్లకోట, జూన్ 16: ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం.. సూపర్ సిక్స్‌లో కూటమి ప్రభుత్వ హామీ.. ఈ హామీ ఎప్పుడు అమలవు తుంది.. ఎలా అమలవుతుందోనని మహిళలు వేయి కళ్లతో ఎదురుచూస్తున్నారు. ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించనున్నారు.పథకం సాధ్యాసాధ్యాలపై అధికా రులు మల్లగుల్లాలు పడుతున్నారు.ఇతర రాష్ట్రాల్లో ఎలా అమలు చేస్తున్నారనే దానిపై దృష్టి సారిస్తు న్నారు. ఉమ్మడి జిల్లాలో ఎన్ని బస్సులు ఉన్నాయి.. కొత్తగా ఎన్ని బస్సులు అవసరం ఉంటుందనే దానిపై లెక్కలు కడుతున్నారు. త్వరలోనే ఈ పథకం అందుబాటులోకి వచ్చే అవకాశం ఉంది.

ఉమ్మడి జిల్లాలో 1200 బస్సులు...

ప్రస్తుతం ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో 1200 ఆర్టీసీ బస్సులు మాత్రమే ఉన్నాయి. ఇక ప్రైవేట్ అద్దె బస్సులు 150 వరకూ ఉన్నాయి. అదే రాష్ట్రస్థాయిలో 11 వేలకు మించి బస్సులు లేవు. మహిళలకు ఉచితంగా బస్సు ప్రయాణం వల్ల అవసరాల రీత్యా కొత్త బస్సులు కొనుగోలు చేయాల్సిందే. ప్రస్తుతం అందుబాటులో ఉన్న బస్సులు ప్రజల ప్రయాణవసరాలకు ఎంత మాత్రం సరిపోవడం లేదు. చాలావరకు కాలం తీరిన బస్సులతో కాలక్షేపం చేయాల్సి వస్తోంది. గత ఐదేళ్లలో కొత్త బస్సుల ఊసు లేకపోవడంతో కాలం తీరిన డొక్కు బస్సులనే ప్రయాణికులు ఆశ్రయించాల్సి వస్తోంది. ప్రస్తుతం మహిళలకు ఉచిత బస్సు పథకం ప్రారంభిస్తే బస్సులు ఎక్కే వారి సంఖ్య అనూహ్యంగా పెరుగుతుంది. మహిళల ఆదరణ కారణంగా ఉన్న బస్సులు సరిపోయే పరిస్థితి ఉండదు. దీంతో కచ్చితంగా కొత్త బస్సులు కొనుగోలు చేయాల్సి వస్తుంది. ఈ పథకాన్ని ప్రారంభించాలంటే కొత్త బస్సుల కొనుగోలు అనివార్యంగా కనిపిస్తోంది. కొనుగోలు చేయకపోతే బస్సులు సరిపోయే పరిస్థితి లేదు. సంస్థకు దశల వారీగా 30 వేల బస్సుల అవసరం ఉందని అప్పుడే అ పథకాన్ని అమలు చేయడం సాధ్యమవుతుందని ఆర్టీసీ ఉద్యోగ సంఘాల రాష్ట్ర నాయకుడు అరిగెల నరసింహారావు అభిప్రాయపడ్డారు. మహిళలకు ఉచిత బస్సు పథకం కోసం కొత్తగా బస్సులు కొనుగోలు చేయడంతో బాటు అదనపు సిబ్బందిని రిక్రూట్‌మెంట్ చేయాల్సి ఉంటుందని, మరింత మందికి ఉద్యోగాలు కూడా వస్తాయని ఉద్యోగ సంఘం నేతలు చెబుతున్నారు.

ప్రైవేటీకరణకు అడ్డుకట్ట..

ఉద్యోగ సంఘాలను భయపెడుతున్న విద్యుత్ బస్సుల స్థానంలో డీజిల్ బస్సులు వస్తాయన్నది ఆర్టీసీ ఉద్యోగ సంఘాల నేతల ఆలోచనగా ఉంది. కేంద్ర ప్రభుత్వం విద్యుత్ బస్సుల విషయమై ఒక పాలసీ తీసుకొచ్చింది. విద్యుత్ బస్సులను అద్దె ప్రాతిపదికన మాత్రమే తీసుకుంటే సంస్థ పూర్తిగా ప్రైవేటీకరణ బాట పట్టే అవకాశం ఉంటుందన్నది ఉద్యోగసంఘాల మాట. మహిళలకు ఉచిత బస్సు వంటి పథకం అమలు చేస్తే విద్యుత్ బస్సుల వంటి భారమైన ప్రాజెక్ట్‌ల జోలికి ప్రభుత్వం వెళ్లదన్నది ఉద్యోగ సంఘాల అంతరంగా తెలుస్తుంది. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో ఆర్టీసీ ఉద్యోగుల నుంచి కూడా ఈ పథకం పట్ల సానుకూల స్పందన వ్యక్తమవుతోంది. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకం ఆర్టీసీ విస్తరణకు తోడ్పడుతుందని ఆర్టీసీ ఉద్యోగ సంఘాలు భావిస్తున్నాయి. ప్రధానంగా ఆర్టీసీ సంరక్షణకు లోతైన అధ్యయనం చేసే స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ (ఎస్‌డబ్ల్యుఎఫ్) మహిళల ఉచిత ప్రయాణ పథకాన్ని గట్టిగా బలపరుస్తుంది. ఆర్టీసీ విస్తరణకు నోచుకోక దాని మనుగడే ప్రశ్నార్థకంగా ఉన్న తరుణంలో ఈ పథకం ద్వారా విస్తరణకు అవకాశాలు ఏర్పడతాయన్నది ఉద్యోగ సంఘాల అభిప్రాయం.

ఎక్కడెక్కడ అమలెలా...

ఇతర రాష్ట్రాల్లో మహిళల ఉచిత రవాణా పథకాన్ని అమలుచేస్తున్న ప్రభుత్వాలు ఖర్చును ఆర్టీసీకి రీయింబర్స్‌మెంట్ చేస్తున్నాయి. మన దగ్గర కూడా రాయితీకి అయ్యే వ్యయాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీకి చెల్లించాలని ఉద్యోగ సంఘ నేతలు కోరుతున్నారు. దేశవ్యాప్తంగా చూస్తే ఢిల్లీ, పంజాబ్, చెన్నై, బెంగళూరు, హైదరాబాద్ నగరాలతో పాటు ఆయా రాష్ట్రాల్లో ఉచిత బస్ ప్రయాణ సౌకర్యం అమలవుతోంది. తమిళనాడు, కర్నాటక రాష్ట ప్రభుత్వాల నుంచి ఏటా ఆర్టీసీకి రూ.4 వేల కోట్ల చొప్పున ప్రభుత్వం నుంచి సాయం అందుతోందని ఎస్‌డబ్ల్యూఎఫ్ రాష్ట్ర కమిటీ చెబుతోంది. ఉచిత బస్సు ప్రయాణం వల్ల తమపై ఒత్తిడి పెరిగే అవకాశం ఉంటుందని ఉద్యోగులు చెప్తున్నారు.

పేదలకు.. పట్టెడన్నం!



- అన్న క్యాంటీన్లకు పునరుజ్జీవం
- పట్టెడన్నంపై గత పాలకుల పగ
- రాజకీయ కక్షతో రగిలిన జగన్
- నాడు వైసీపీ పాలనలో మూసివేత
- చంద్రన్న రాకతో తెరిచే ఏర్పాట్లు
- సెప్టెంబరు 21 నాటికి ప్రారంభం
- రూ.5లకే టిఫిన్, భోజనం

(రాజమహేంద్రవరం-ఆంధ్రజ్యోతి)

అన్న క్యాంటీన్లు..తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో చంద్రబాబు ఆలోచనతో రోజూ వందల మంది పేదల ఆకలితీర్చిన అక్షయపాత్రలు. క్యాంటీన్‌లోకి వెళ్లి రూ.5 ఇస్తే శుచిగా.. శుభ్రంగా.. గౌరవంగా వేడివేడిగా భోజనం అందేది.అయితే వైసీపీ రాజకీయ కక్ష పేదలకు పెట్టే పట్టెడన్నాన్ని వదల్లేదు.జగన్ ప్రభుత్వంలో అన్న క్యాంటీన్లను నిర్దాక్షిణ్యంగా మూసేశారు. ఆ భవనాలు ధ్వంస మయ్యే స్థితికి చేర్చారు.అయితే చంద్రబాబు సీఎంగా రాష్ట్ర పగ్గాలు చేపట్టిన తర్వాత తొలిగా పెట్టిన ఐదు సంతకాల్లో అన్న క్యాంటీన్లు పునఃప్రారంభం కూడా ఒకటి.క్యాంటీన్లను పునఃప్రారంభించడా నికి 100 రోజుల ప్రణాళికతో అధికా రులు వేగంగా చర్యలు చేపడుతున్నారు. చంద్ర బాబు ఆదేశాలతో పనులు ఆరంభించారు. ఇప్పటికే ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్న క్యాంటీన్లపై దృష్టిపెట్టారు.

నాడు తమిళనాడులో చూసి..

2013లో తమిళనాడు ముఖ్యమంత్రి జయలలిత ఆ రాష్ట్రంలో అమ్మ క్యాంటీన్లను ప్రారంభించింది. నామమాత్రపు ధరకు పేదల కడుపు నిండేది. పేదలు, మధ్యతరగతి ప్రజల ఆదరణ బాగా ఉండడంతో 2014లో చంద్రబాబు ఏపీ సీఎం అయిన తర్వాత మంత్రులను పంపించి ఆ పథకాన్ని అధ్యయనం చేయించారు. మన రాష్ట్రంలో కూడా అలాంటి సదుపాయాన్ని కల్పిం చాలని సంకల్పించారు. అన్న క్యాంటీన్ల పేరుతో పేదలకు నామమాత్రపు ధరకు ఆహారం అందించాలని ఆలోచన చేసిన తర్వాత ఒక్కో భవనానికి రూ.25లక్షలు వెచ్చించి అధునాతనంగా నిర్మించారు. వివిధ పనులపై పట్టణాలకు వచ్చే వాళ్లకు సదుపాయంగా ఉండే విధంగా పేదలు ఎక్కువగా సంచరించే ప్రదేశాల్లో అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేశారు. ఉదాహరణకు రాజమహేంద్రవరంలో పేదలు నివసించే క్వారీ సెంటర్, ప్రజలు రోజూ వివిధ పనులపై వచ్చే మునిసిపాలిటీ బయట, ప్రభుత్వాస్పత్రి ప్రాంగణంలో వీటిని ఏర్పాటు చేశారు. ఈ క్యాంటీన్లు మునిసిపల్ కమిషనర్ స్థాయి అధికారి ప్రత్యక్ష పర్యవేక్షణలో పని చేసేవి. కేవలం రూ.5కే హాట్ ప్యాక్‌లలో ఉండే వేడివేడి ఆహార పదార్థాలను వడ్డించేవారు. దీంతో ఆస్పత్రికి రోగుల కూడా వచ్చే సహాయకులతో పాటు ఆటో,రిక్షా తదితర కార్మికుల ఆకలి తీరేది.ఉన్నత వర్గాల వాళ్లు కూడా ఈ అన్న క్యాంటీన్లలో తినడానికి ఏ మాత్రమూ సందే హించే వారు కాదు.వీటిలో వాతావరణం అలా ఉండేది.

ఇదీ మెనూ..

రూ.15లకే ఉదయం టిఫిన్, మధ్యాహ్నం, రాత్రి భోజనం అందుబాటులో ఉండేది. ప్రతి రోజూ ఇడ్లీ, చట్నీ/పొడి, ఉప్మా, పొంగల్, పూరి, కుర్మా ఇలా ఏదోక రెండు మూడు రకాల టిఫిన్స్ అందుబాటులో ఉండేవి.మధ్యాహ్నం, రాత్రి అన్నం, పప్పు, సాంబారు, పెరుగు, పచ్చడి అందించేవారు. వారంలో ఒకరోజు స్పెషల్ రైస్ పేరుతో బిర్యానీ వంటివి వడ్డిచేవాళ్లు. ఉదయం 7.30గంటల మొద లుకొని రాత్రి 9 గంటల వరకూ అన్న క్యాంటీన్ తెరిచి ఉండేది. రోజుకు జిల్లాలోని అన్న క్యాంటీన్లు సుమారు 1500 మంది ఆకలి తీర్చేవి. ఉదయం టిఫిన్, మధ్యాహ్నం,సాయంత్రం భోజనానికి కలిపి రూ.15 తీసుకొనేవాళ్లు. కానీ, వాస్తవ ఖరీదు రూ.73. ప్రభుత్వం రూ.58 భరించేది. ఉదయం టిఫిన్ రూ.18కి ప్రభుత్వం రూ.13,మధ్యాహ్న భో జనానికి రూ.27.50కి రూ.22.50, రాత్రి భోజనానికి రూ.27.50కి రూ.22.50 ప్రభుత్వం చెల్లించేది.

వంద రోజుల ప్రణాళిక...

కూటమి ప్రభుత్వం రావడంతో అన్న క్యాంటీన్లను ఎట్టి పరిస్థితుల్లోనూ 100 రోజుల్లోపు పునరుద్ధరించాలని చంద్రబాబు ఆదేశించారు. ఈ మేరకు కార్యాచరణను అధికారులు సిద్ధం చేశారు. దీని ప్రకారం ఈ నెల 15వ తేదీకి తమ పరిధిలోని క్యాంటీన్లను పరిశీలించి తాజా పరిస్థితి, ఫర్నిచర్ తదితర అవసరాలపై కమిషనర్లు ప్రభుత్వానికి ప్రాథమిక నివేదిక అందించారు. 19వ తేదీలోపుగా పునరుద్ధరణకు సంబంధించి అంచనాలు సిద్ధం చేస్తారు. జూలై నెలాఖరుకు క్యాంటీన్లకు ఉదయం, మధ్యాహ్నం, రాత్రి ఆహారం సరఫరా చేసే ఏజెన్సీని ఖరారు చేస్తారు. ఆగస్టు 10వ తేదీనాటికి ఆయా ఏజెన్సీలకు ప్రభుత్వం అనుమతులిస్తుంది. 15వ తేదీకి కొత్త క్యాంటీన్ల నిర్మాణానికి కాంట్రాక్టర్లతో అగ్రిమెంట్లు చేస్తారు. సెప్టెంబరు 21కి అన్ని మునిసిపాలిటీలు, కార్పొరేషన్లలో అన్న క్యాంటీన్లు ప్రారంభిస్తారు. ప్రస్తుతం ఉన్న వాటితోపాటు మరిన్ని అన్న క్యాంటీన్లను అందు బాటులోకి తేనున్నారు.

కొమ్మనాపల్లిలో తగ్గిన డయేరియా కేసులు

- కొనసాగుతున్న ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమం
- ట్యాంకర్ల ద్వారా తాగునీటి సరఫరా
- జిల్లా వైద్యఆరోగ్య శాఖాధికారుల పర్యటన
- ప్రత్యేక బృందాలతో ఇంటింటా సర్వే
- బాధితులకు మెరుగైన వైద్యం-యనమల

తొండంగి, జూన్ 16: కాకినాడ జిల్లా తొండంగి మండలం కొమ్మనాపల్లి గ్రామంలో గత నాలుగు రోజులుగా పదుల సంఖ్యలో నమోదైన డయేరియా కేసుల సంఖ్య ఆదివారం నాటికి ఐదుకు చేరి తగ్గుముఖం పట్టాయి. జిల్లా అధికారులు, స్థానిక వైద్యాధికారులు నిరంతర పర్యవేక్షణలో డయేరియా రోగులకు వైద్య సేవలు అందించారు. స్థానిక సచివాలయంలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరంలో ఐదుగురికి చికిత్స అందించారు. గత నాలుగు రోజులుగా సుమారు 80 మంది రోగులు డయేరియా బారిన పడ్డారు. వీరిలో 36 మందిని జీజీహెచ్‌కు తరలించారు. వివిధ ప్రైవేటు ఆస్పత్రుల్లో మరికొందరు చికిత్స పొందుతున్నారు. తాగునీటి కలుషితం కారణంగానే వ్యాధి వ్యాపించినట్లు గ్రామస్థులు చెప్పారు. తాగునీటి శాంపిళ్లు సేకరించి ల్యాబ్‌కు పంపారు. దానికి సంబంధించిన రిజల్ట్ రావాల్సి ఉంది. గ్రామంలో మురుగు కాల్వల పూడికతీత పనులు కొనసాగుతున్నాయి. సిల్ట్ ట్రాక్టర్లతో తరలించారు. వివిధ గ్రామాల నుంచి డిప్యూటేషన్ పై నియమించిన పారిశుధ్య సిబ్బంది పారిశుధ్య కార్యక్రమాలు కొనసాగిస్తున్నారు. ఐదు ట్రాక్టర్ల ద్వారా తాగునీటిని ఇంటింటికి సరఫరా చేస్తున్నారు. గ్రామంలో పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టే నిమిత్తం కోటనందూరు, తుని తదితర మండలాల నుంచి కూడా పారిశుధ్య సిబ్బందిని రప్పిస్తున్నారు.



సమీక్షిస్తున్న డీఎంఅండ్‌హెచ్‌వో నర్సింహనాయక్



పరామర్శిస్తున్న ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ రత్నకుమార్

గ్రామాన్ని సందర్శించిన జిల్లా అధికారులు

కొమ్మనాపల్లి గ్రామంలో జరుగుతున్న డయేరియా నివారణ కార్యక్రమాలను జిల్లా వైద్యశాఖాధికారి నర్సింహనాయక్, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి రత్నకుమార్, డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌వో సరిత, పెద్దాపురం ఆర్డీవో సీతారామాంజనేయులు సందర్శించారు.జిల్లా వైద్యాధికారి నర్సింహనాయక్ వైద్య సిబ్బందితో సమావేశమై పలు సూచనలు చేశారు. వైద్య సిబ్బందిని ఇంటింటా సర్వే చేయాలని ఆదేశించడంతో 334 గృహాలలో సర్వే నిర్వహించారు. అన్ని నీటి వనరులను క్లోరినేషన్ చేయాలని ఆదేశించారు. నిరంతరం అప్రమత్తంగా ఉండి రోగులకు మెరుగైన వైద్య సహాయం అందించాలన్నారు. ఎంపీడీవో మార్కేండేశ్వరరావు, వైద్యాధికారులు డాక్టర్ రవికుమార్, డాక్టర్ భారతి, గ్రామ సర్పంచ్ కోన అమ్మాజీ సూర్యనారాయణ తదితరులు ఉన్నారు.

బాధితులకు మెరుగైన వైద్యం: యనమల రామకృష్ణుడు

కొమ్మనాపల్లి గ్రామంలో డయేరియా బారిన పడిన వారికి మెరుగైన వైద్యం అందించేందుకు చర్యలు తీసుకున్నట్లు శాసన మండలి ప్రతిపక్ష నేత యనమల రామకృష్ణుడు తెలిపారు. ఇప్పటికే ఎమ్మెల్యే యనమల దివ్య గ్రామాన్ని సందర్శించి అధికారులకు పలు సూచనలు చేశారన్నారు. తాను జిల్లా కలెక్టర్, ఇతర అధికారులతో మాట్లాడి రోగులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా మెరుగైన వైద్యం అందించాలని సూచించామన్నారు. జీజీహెచ్‌లో ప్రత్యేక వార్డు ఏర్పాటు చేశారని, ఎవరూ ఎటువంటి భయాలకు లోనవ్వవద్దన్నారు. గ్రామంలో వ్యాధి పూర్తిగా అదుపులోకి వచ్చేంత వరకూ నిరంతరాయంగా వైద్య శిబిరం నిర్వహించాలని సూచించామన్నారు.

ఘనంగా ప్రారంభమైన బాలబాలాజీస్వామి కల్యాణోత్సవాలు



మామిడికుదురు, జూన్ 16: అప్పనపల్లి బాలబాలాజీస్వామి తిరు కల్యాణోత్సవాలు ఆదివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. జ్యేష్ఠ శుద్ధ దశమి ఆదివారం స్వామివారికి విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవచనం, పంచగవ్యప్రాశన, పరిషత్ దక్షిణ, రుత్విక్‌వరుణ, అంకురార్పణ, అగ్ని ప్రతిష్ఠాపన హోమం, మంగళాశాసనం, తీర్థ ప్రసాద గోష్ఠిలను అర్చకుడు గొడవర్తి శ్రీనివాసాచార్యులు, అర్చక బృందం ఆధ్వర్యంలో ఘనంగా జరిపారు. సాయంత్రం అమలాపురానికి చెందిన శ్రీలక్ష్మీవల్లభ అన్నమయ్య భజన మండలి కోలాట భజన ఆకట్టుకుంది. బాలబాలాజీస్వామి సన్నిధి భక్తులతో కోలాహలంగా మారింది. సోమవారం రాత్రి 8.59 గంటలకు స్వామివారి తిరుకల్యాణం నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు చేసినట్టు ఆలయ సహాయ కమిషనరు జి.మాధవి తెలిపారు. భక్తులు కల్యాణాన్ని తిలకించి తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని ఆమె కోరారు.



స్తంభాన్ని ఢీకొన్న కారు

రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి గాయాలు

గండేపల్లి, జూన్ 16: కాకినాడ జిల్లా గండేపల్లి మండలంలో మల్లేపల్లి గ్రామ శివారున జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి స్వల్పగాయాలయ్యాయి. స్థానికుల సమాచారం ప్రకారం... రాజమండ్రి వైపు నుంచి వైజాగ్ వైపు వెళ్లే కారు అదుపుతప్పి డివైడర్ ఎక్కి స్తంభాన్ని ఢీకొంది. అయితే కారులో ఉన్న ఆరుగురికి ప్రమాదం తప్పింది. సంఘటన స్థలానికి హైవే పోలీసులు వాహనంలో చేరుకుని ప్రమాద వివరాలు సేకరిస్తుండగా అన్నవరం నుంచి రాజమండ్రి వైపు వెళ్తున్న కారు రోడ్డు పక్కనే ఆగి ఉన్న హైవే పోలీసు కారును వెనుక నుంచి ఢీకొట్టడంతో పామాయిల్ తోటలోకి దూసుకెళ్లింది. కారులో ఉన్న ముగ్గురికి స్వల్ప గాయాలయ్యాయి. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం జగ్గంపేట ప్రభుత్వాస్పత్రికి తరలించారు.





గాయపడిన మహిళ

కుటుంబంలో చిచ్చుపెట్టిన ఎన్నికల పందెం

భార్యను హత్య చేసిన భర్త?

- అప్పు చేసి వైసీపీ మీద రూ.3.50 లక్షల పందెం
- ఓడిపోవడంతో అప్పు తీర్చేందుకు నగలు ఇవ్వాలని భార్యపై ఒత్తిడి



సీత(ఫైల్)

సర్పవరం జంక్షన్, జూన్ 16: అసెంబ్లీ ఎన్నికల్లో వైసీపీ తరపున రూ. 3.50 లక్షలు అప్పుచేసి బెట్టింగ్ కాశాడు. పందెంలో డబ్బులు పోయాయి. అప్పు తీర్చేందుకు భార్య బంగారం ఇవ్వమని అడిగాడు. ఆమె నిరాకరించడంతో నిద్రలో ఉండగా కిరాతకంగా హత్య చేశాడు. ఈ సంఘటన కాకినాడ రూరల్ హార్బర్ పేటలో జరిగింది. ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా కాట్రేనికోన మండలం పల్లంకు చెందిన ఓలేటి నరసింహమూర్తికి, ఓలేటి సీత (26)కు ఎనిమిదేళ్ల కిందట వివాహం జరిగింది. వీరికి ఇద్దరు మగ పిల్లలు ఉన్నారు. కుటుంబ పోషణ కోసం భర్త స్థానిక పోర్టులో సెక్యూరిటీగా పని చేస్తూ, చేపలు పడే సమయంలో రిక్షా తొక్కుతూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. భార్య స్థానికంగా గల రొయ్యల కంపెనీలో పని చేస్తోంది. అన్యోన్యంగా సాగిన వీరి కాపురంలో బెట్టింగ్ భూతం చిచ్చురేపింది. వైసీపీ గెలుపుపై అప్పు చేసి రూ. 3.50 లక్షలు బెట్టింగ్‌కు పాల్పడ్డాడు. ఈ పందెంలో ఓడిపోవడంతో చేసిన అప్పు తీర్చలేక, బంగారం, డబ్బుల కోసం భార్యను వారం రోజుల నుంచి వేధింపులకు గురి చేస్తున్నాడు. దాంతో ఇద్దరి మధ్య గొడవలు జరుగుతున్నాయి. కుమార్తె సంతోషం కోసం సీత తండ్రి పాలెపు కాసుబాబు కొంత సొమ్ముని అల్లుడు నరసింహమూర్తికి ముట్టచెప్పాడు. ఇంకా డబ్బుల కోసం తాకట్టు పెట్టేందుకు బంగారు వస్తువులు ఇవ్వాలని శనివారం రాత్రి భార్యను అడగ్గా, ఆమె నిరాకరించడంతో ఇద్దరి మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకోగా స్థానికులు సర్దిచెప్పారు. ఈ క్రమంలో ఆదివారం తెల్లవారుజామున సుమారు 3-4 గంటల సమయంలో తన భార్య ఓలేటి సీత తలపై ఎవరో దాడి చేసి పుస్తెలతాడు, చెవిలీలు తీసుకుని హత్య చేశారంటూ నరసింహమూర్తి పోలీసులు, బంధువులకు సమాచారం అందించాడు. ఈ సమాచారంతో కాకినాడ ఎస్‌డీపీవో కె.హనుమంతరావు, సర్పవరం ఇన్‌చార్జి ఎస్‌హెచ్‌వో ఏ.సన్యాసిరావు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించారు. హత్యకు గల కారణాలపై భర్త, బంధువులు, స్థానికులను అడిగి వివరాలు సేకరించారు. బెట్టింగ్‌లో డబ్బులు పోగొట్టుకున్న అల్లుడు నరసింహమూర్తి గత వారం రోజులుగా డబ్బులు కోసం కుమార్తెను వేధింపులకు గురిచేస్తున్నాడని సీత తల్లి వీరవేణి పోలీసులకు తెలిపింది. డబ్బుల కోసం కావాలనే అల్లుడే ఈ హత్య చేసి ఏమీ తెలియనట్లు నాటకాలు ఆడుతున్నాడని తక్షణమే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేసింది. మృతురాలి తల్లి వీరవేణి ఫిర్యాదుతో ఎస్‌డీపీవో హనుమంతరావు ఆధ్వర్యంలో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌హెచ్‌వో సన్యాసిరావు తెలిపారు. ఈ హత్య బయటవారు చేశారా, అంతర్గతంగా చేశారనేది దర్యాప్తులో తేలుతుందన్నారు. మృతదేహాన్ని పోస్ట్ మార్టం నిమిత్తం జీజీహెచ్‌కు తరలించినట్లు చెప్పారు.

అనంతలక్ష్మి అమ్మవారికి వజ్ర కిరీటం

శ్రావణ మాసంలో సమర్పించేందుకు దాత సన్నాహాలు

అన్నవరం, జూన్ 16: కోరిన కోర్కెలు తీర్చే కలియుగ దైవం అన్నవరం సత్యదేవుడి పర్వదినాలు మినహా నిత్యం వజ్ర కిరీటంతో భక్తులకు దర్శనమిస్తుండగా త్వరలో దేవేరి అనంతలక్ష్మీ అమ్మవారు వజ్ర కిరీట అలంకారంలో భక్తులను అనుగ్రహించనున్నారు. పూర్వపు ట్రస్టీ, దేవస్థానం డోనార్ అయిన లలిత రైస్ ఇండస్ట్రీస్ అధినేతల్లో ఒకరైన మట్టే సత్యప్రసాద్ దీనిని అమ్మవారికి చేయించారు. ఈ మేరకు ఆదివారం ఆయన ఈవో రామచంద్రమోహన్‌ను కలిసి చర్చించారు. కంచి పీఠాధిపతి విజయేంద్ర సరస్వతీ స్వామీజీ సూచనలతో శ్రావణ మాసంలో అందజేయనున్నట్లు ఈవోకు తెలిపారు. సుమారు కిలో బంగారం, 130 క్యారెట్ల వజ్రాలతో వీటిని తయారు చేయించినట్లు దాత తెలిపారు. అమ్మవారికి వజ్రకిరీటం, స్వామి, అమ్మవార్ల వజ్ర కర్ణాభరణాలకు సుమారు రెండు కోట్లు వ్యయం అవుతుందని అంచనా వేశారు. ఆయన వెంట మట్టే ఆదిశంకర్ తదితరులున్నారు.

భీమేశ్వరాలయంలో ప్రత్యేక పూజలు



గోపూజలో పాల్గొన్న ఎమ్మెల్యే చినరాజప్ప

సామర్లకోట, జూన్ 16: పంచారామ పుణ్యక్షేత్రమైన సామర్లకోట కుమార రామ భీమేశ్వరాలయంలో శివలింగ జీర్ణోద్ధారణ ప్రక్రియ పూర్తి కావడంతో ఆదివారం నిర్వహించిన సంప్రోక్షణ పూజలలో పెద్దాపురం ఎమ్మెల్యే విజేత నిమ్మకాయల చినరాజప్ప పాల్గొన్నారు. ఆలయ కార్యనిర్వాహణాధికారి బళ్ల నీలకంఠం ఆధ్వర్యంలో పండితులు సోమేశ్వరశర్మ, వెంకన్న, అంజిబాబు, శ్రీనివాసరావు, వినయ్ తదితరులు పూజలు జరిపించారు. గత నెల 28 నుంచి భారతీయ పురావస్తు శాఖ ఆధీనంలో గర్భాలయంలో శివలింగానికి జీర్ణోద్ధారణ పనులు శనివారం సాయంత్రానికి పూర్తిచేసి ఆలయ ఈవో నీలకంఠంకు అప్పగించారు. దీంతో ఆలయ సాంప్రదాయాలకు అనుగుణంగా శివలింగ సంప్రోక్షణ పూజలు ఆదివారం నిర్వహించారు. సోమవారం ఏకాదశి మహాపర్వదినం సందర్భంగా భక్తులకు యథాతథంగా స్వామివారి దర్శనాలకు ఏర్పాట్లు చేసినట్లు ఈవో నీలకంఠం ఎమ్మెల్యే చినరాజప్పకు వివరించారు. అంతకు ముందు ఆలయం ఆవరణలో శివలింగానికి పంచద్రవ్యములతో ఎమ్మెల్యే చినరాజప్ప అభిషేకించారు. ఆలయంలో నంది మండపం వద్ద ప్రత్యేక వేదికపై ఏర్పాటుచేసిన ఉత్సవమూర్తులను ఎమ్మెల్యే చినరాజప్ప దర్శించి ప్రసాదాలు స్వీకరించారు. ముందుగా ఆలయానికి చేరుకున్న ఎమ్మెల్యేకు ఆలయ కార్యనిర్వహణాధికారి నీలకంఠం ఆధ్వర్యంలో ఆలయ పండితులు పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా చినరాజప్ప మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సోమవారం పోలవరం ప్రాజెక్ట్ సందర్శించేందుకు రానున్నందున తనకు సైతం ఆహ్వానం అందిందని సోమవారం ఉదయం పోలవరం బయలుదేరి వెళుతున్నట్లు చెప్పారు.

అన్నవరం దేవస్థానం పాలకమండలి సభ్యుడి రాజీనామా

అన్నవరం, జూన్ 16: అన్నవరం దేవస్థానం పాలకమండలి సభ్యత్వానికి ఆదివారం మరో సభ్యుడు రాజీనామా చేశారు. మాజీ మంత్రి దాడిశెట్టి రాజా సిఫార్సుతో తేటగుంటకు చెందిన పేరూరి బద్రీనారాయణను పాలక మండలి సభ్యుడిగా నియమించారు. ప్రభుత్వం మారడంతో నామినేటెడ్ పోస్టులు రద్దు ఉత్తర్వులు త్వరలో వెలువడడంతో బద్రీనారాయణ రాజీనామా చేశారు. తన రాజీనామా లేఖను ఈవో రామచంద్రమోహన్‌కు అందజేశారు. నాలుగురోజుల క్రితం కర్రి బామిరెడ్డి రాజీనామా చేసిన సంగతి విదితమే. అయితే మిగతా సభ్యులు స్వచ్ఛంద రాజీనామా చేస్తారా ఉత్తర్వులు వచ్చే వరకు వేచిచూస్తారా అనేది తెలియాలి. అయితే ఇప్పట్లో పాలకమండలి సమావేశాలు నిర్వహించే అవకాశం లేదని దేవస్థానం అధికారులు పేర్కొంటున్నారు.

శిరోముండనం కేసు.. సామాజిక స్వేచ్ఛ కోసం పోరాటం

దామోదరం సంజీవయ్య నేషనల్ లా స్కూల్ ప్రొఫెసర్ కె.సుధ



మాట్లాడుతున్న ప్రొఫెసర్ సుధ

అమలాపురం రూరల్, జూన్ 16: దేశంలో రాజకీయ, సామాజిక స్వేచ్ఛ కోసం జరిగిన సుదీర్ఘ పోరాటమే వెంకటాయపాలెం శిరోముండనం కేసు అని దామోదరం సంజీవయ్య నేషనల్ లా స్కూలు ప్రొఫెసర్ కె.సుధ పేర్కొన్నారు. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా అమలాపురం రూరల్ ఈదరపల్లిలోని అంబేడ్కర్ భవన్‌లో ఆదివారం ప్రముఖ కవి నామాడి శ్రీధర్ అధ్యక్షతన 'శిరోముండనం తీర్పు-నేరానికి తగిన శిక్షణ' అంశంపై మానవ హక్కుల వేదిక ఆధ్వర్యంలో సదస్సు నిర్వహించారు. ముఖ్య వక్తగా హాజరైన డాక్టర్ సుధ మాట్లాడుతూ దేశంలోను, రాష్ట్రంలోను జరుగుతున్న ఆత్మగౌరవ పోరాటాలన్నీ ప్రజాస్వామ్యాన్ని కాపాడడం కోసమేనన్నారు. ఇటువంటి పోరాటాలను పౌర సమాజం వ్యక్తిగత సమస్యలుగా అర్థం చేసుకుంటే దేశ ప్రజాస్వామ్య విలువలకు తీరని అన్యాయం చేసినట్టేనన్నారు. నిరంతర ప్రజా పోరాటాలు మాత్రమే న్యాయ, శాసన వ్యవస్థలను సక్రమంగా వ్యవహరించేలా చేయగలుగుతాయన్నారు. వెంకటాయపాలెం శిరోముండనం కేసులో 28 ఏళ్ల పాటు ఎటువంటి రాజకీయ, ఆర్థిక ప్రలోభాలకు లొంగకుండా న్యాయం కోసం పోరాడిన వారంతా బాధితులు కారని, వారంతా ప్రజా పోరాట యోధులని ఆమె అభివర్ణించారు. శిరోముండనం బాధితుడు కోటి చినరాజు మాట్లాడుతూ తోట త్రిమూర్తులు అనుచరులు చేస్తున్న రిగ్గింగును తాము ఎన్నికల ఏజెంట్లుగా అడ్డుకోవడమే శిరోముండనానికి దారితీసిందన్నారు. మరో బాధితుడు చల్లపూడి పట్టాభిరామయ్య మాట్లాడుతూ ఎన్నికల వేళ తమను తీవ్రంగా కొట్టి గాయపరిచి భయభ్రాంతులకు గురిచేశారన్నారు. అప్పటి నుంచి ఇప్పటివరకు ప్రభుత్వాలు నిందితుడిని కాపాడేందుకు అన్ని విధాలా సహకరించాయన్నారు. తొలుత పోరాటానికి సహకరించిన గుత్రాల పరంజ్యోతి, తిరుమాని సత్యనారాయణరాజు, కె.బాలగోపాల్, బొజ్జా తారకంలకు గుబ్బల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జోహార్లు అర్పించారు. దళిత ఐక్య పోరాట వేదిక నాయకుడు వెంటపల్లి భీమశంకరం మాట్లాడుతూ ప్రజా సంఘాల సమష్టి కృషే శిరోముండనం కేసు విజయమన్నారు. ఈ కేసులో ఎదుర్కొన్న అనేక అవస్థలను ఆయన వివరించారు. సదస్సులో మానవహక్కుల వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యేడిద రాజేష్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎ.రవి, జి.రోహిత్, జిల్లా శాఖ అధ్యక్షుడు మహ్మద్ ఇక్బాల్, జిల్లా ప్రధాన కార్యదర్శి ముత్యాల శ్రీనివాస్, గౌరవ్, విశ్రాంత డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్ ఐఎన్ మల్లేశ్వరరావు, న్యాయవాదులు, బడుగు భాస్కరజోగేష్, నందిక శ్రీనివాస్, పెయ్యల సత్యనారాయణ మాట్లాడారు.



ప్రజలకు అభివాదం చేస్తున్న మంత్రి సుభాష్

మంత్రి సుభాష్‌కు ఘన స్వాగతం

రామచంద్రపురం(ద్రాక్షారామ), జూన్ 16: మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసి తొలిసారిగా నియోజకవర్గానికి విచ్చేసిన కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్‌కు ఆదివారం ఘన స్వాగతం లభించింది. రావులపాలెం నుంచి మొదలైన విజయోత్సవ ర్యాలీలో మంత్రి సుభాష్‌కు అడుగడుగునా నాయకులు, కార్యకర్తలు, ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు. పూలమాలలతో ముంచెత్తారు. టీడీపీ, జనసేన, బీజేపీ శ్రేణులు వేలాది మందితో విజయోత్సవ ర్యాలీ సాగింది. రామచంద్రపురం చేరే సరికి రాత్రి 9 దాటింది. బైపాస్ రోడ్డు సెంటర్‌లో టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. టీడీపీ మహిళా నాయకులు జాస్తి విజయలక్ష్మి, గజలక్ష్మి, దేవళ్ల వెంకటలక్ష్మి, బళ్ల లక్ష్మి తదితరులు హారతులు ఇచ్చి పూలమాలలతో స్వాగతం పలికారు. ఏరియా ఆసుపత్రి వద్ద మేదర్ల సంఘం ఆధ్వర్యంలో గజమాలతో ఘనస్వాగతం పలికారు. రాజగోపాల్ సెంటర్‌లో క్రేన్‌తో అభిమానులు గజమాల వేశారు. రామచంద్రపురం నుంచి తాళ్లపొలం, జగన్నాయకులపాలెం మీదుగా ద్రాక్షారామకు ర్యాలీ చేరుకుంది. సోమవారం సుభాష్ పుట్టినరోజు కావడంతో నాయకులు, కార్యకర్తల మధ్య సుభాష్ కేక్ కట్ చేశారు. టీడీపీ నాయకులు గంధం పళ్లంరాజు, రాయపురెడ్డి రాజా, మేడిశెట్టి శేషారావు, కడియాల రాఘవన్, రవ్వాభూషణం తదితరులు ఉన్నారు.

30 టన్నుల రేషన్ బియ్యం పట్టివేత

నల్లజర్ల, జూన్ 16: అక్రమంగా రేషన్ బియ్యం తరలిస్తున్న లారీ విజిలెన్స్ అధికారులు పట్టుకుని సీజ్ చేశారు. విజిలెన్స్ ఎస్ఐ జగన్నాథరెడ్డి వివరాల ప్రకారం.. నల్లజర్ల మండలం జగన్నాథపురం రహదారిలో రేషన్ బియ్యం లారీ ఉన్నట్టు సమాచారం రావడంతో ఆదివారం ఉదయం తన సిబ్బందితో వెళ్లి దాడి చేశారు. ఛత్తీస్‌గఢ్‌కు చెందిన లారీలో 30 టన్నులు రేషన్ బియ్యం ఉన్నట్టు గుర్తించారు. బియ్యం జగన్నాథపురం నుంచి ఛత్తీస్‌గఢ్‌లోని రాయపూర్‌కు వెళుతున్నట్టు నిర్ధారించుకుని డ్రైవర్ కార్తీక గడభ, లారీ యాజమాని లక్ష్మణ్ శ్రీవాస్‌లపై కేసు నమోదు చేసినట్టు చెప్పారు. రేషన్ బియ్యం గోపాలపురం ఎంఎల్ఎస్ పాయింట్‌లో చేర్చి లారీని నల్లజర్ల పోలీస్‌స్టేషన్‌కు అప్పగించారు. దాడిలో విజిలెన్స్ కానిస్టేబుల్స్ జీవానంద, వీరబాబు, సివిల్ సప్లై డీటీ సత్యనారాయణ రాజు, వీఆర్వో మూర్తి, నల్లజర్ల పోలీసులు పాల్గొన్నారు.

54 ఏళ్ల తర్వాత పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



పూర్వ విద్యార్థుల గ్రూప్ ఫొటో

అంతర్వేది, జూన్ 16: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా సఖినేటిపల్లి మండలం మోరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పూర్వ విద్యార్థులంతా ఆదివారం ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేసుకున్నారు. 1968-69 సంవత్సరంలో ఎస్ఎస్ఎల్‌సీ చదువుకున్న పూర్వ విద్యార్థులు తమ గురువులను సన్మానించి వారి అభిమానాన్ని చాటుకున్నారు. ఈ గురు సత్కారం ఎన్నటికీ మరువలేనిదని, ఆనాటి హెచ్‌ఎం చీర్ల సాంబశివరావు, ఉపాధ్యాయులు కట్టా సూర్యనారాయణ, కంతేటి వెంకట్రామరాజు అన్నారు. ఎక్కడెక్కడో స్థిరపడి పూర్వ విద్యార్థులంతా ఒకచోట కలిసి వారివారి సంతోషాలను పంచుకున్నారు. వివిధ ఉద్యోగాలు, వ్యాపారాల్లో స్థిరపడిన వృద్ధ విద్యార్థులు వారి గురువులకు పాదాభివందనం చేసి గత స్మృతులను నెమరువేసుకున్నారు. వారు ఎలా స్థిరపడ్డారో వారి పిల్లల గురించి తెలుసుకుని మా గురుదేవులు ఎంతో మురిసిపోయారన్నారు. కార్యక్రమంలో ప్రస్తుత హెచ్‌ఎం శ్రీధర్, జాన శంకరరావు (బాబ్జి), సుప్రీంకోర్టు న్యాయవాది మంగళంపల్లి శ్రీరామమూర్తి, జాన సుబ్రహ్మణ్యేశ్వరరావు, యెనుముల సుబ్బారావు, చింతా సుధాకరరావు, చింతా వీవీ సత్యనారాయణ, యెనుముల సత్యనారాయణ, గెడ్డం పేర్రాజు, పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి రగ్బీ పోటీల్లో ఉమ్మడి జిల్లాకు మూడో స్థానం



మూడో స్థానం సాధించిన జట్టు సభ్యులు

పిఠాపురం, జూన్ 16: రాష్ట్రస్థాయి రగ్బీ పోటీల్లో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా పురుషుల జట్టుకు మూడో స్థానం లభించింది. ఉమ్మడి జిల్లా జట్టు బాపట్లలో జరిగిన రాష్ట్రస్థాయి చాంపియన్‌షిప్ పోటీల్లో పాల్గొన్నారు. అక్కడ క్రీడాకారులు ప్రతిభ కనబరిచి మూడో స్థానంలో నిలిచినట్లు రగ్బీ అసోసియేషన్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు ఇమ్మిడిశెట్టి నాగేంద్రకుమార్, కోచ్ పి.లక్ష్మణరావు తెలిపారు. ఉమ్మడి జిల్లా రగ్బీ జట్టును జిల్లా క్రీడాభివృద్ధి అధికారి శ్రీనివాస్‌కుమార్, అసోసియేషన్ టెక్నికల్ కమిటీ చైర్మన్ నాగలింగేశ్వరరావు, ఉపాధ్యక్షుడు కేతవరపు కృష్ణ, సభ్యులు కె.పద్మనాభం, సోము గోవిందరాజు, బి.వంశీ, జి.శివప్రసాద్, బి.సతీష్ అభినందించారు.

సత్యదేవుని ఆలయంలో అల్లరి నరేష్ పూజలు



అన్నవరం, జూన్ 16: రత్నగిరివాసుడైన సత్యదేవుడి సన్నిధిలో ప్రముఖ సినీనటుడు అల్లరి నరేష్ కుటుంబ సభ్యులతో స్వామిని దర్శించి ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఆయనకు ఆలయ పీఆర్వో కృష్ణారావు ఆలయ మర్యాదలతో ఘనస్వాగతం పలకగా దర్శనానంతరం వేద పండితులు వేదాశీర్వచనాలు అందజేశారు.

తలుపులమ్మ లోవలో భక్తుల కిటకిట



తుని రూరల్, జూన్ 16: తూర్పు కనుమల్లో కొలువై భక్తుల ఆరాధ్య దైవమైన తలుపులమ్మ అమ్మవారి లోవ క్షేత్రానికి ఆదివారం భక్తులు పోటెత్తారు. వేకువజామునే తెలుగు రాష్ట్రాల నలుమూలల నుంచి వేలాదిగా భక్తులు తరలివచ్చారు. ప్రత్యేక క్యూలైన్‌లో బారులు తీరిన భక్తులు అమ్మవారి ప్రధాన ఆలయంలో తల్లిని దర్శించుకుని మొక్కుబడులు చెల్లించుకున్నారు. సుదూర ప్రాంతాల నుంచి కుటుంబ సమేతంగా లోవకు తరలివచ్చిన భక్తులు దేవస్థానం ఏర్పాటు చేసిన వసతి గదులు, బహిరంగ ప్రదేశాలలోని వంటషెడ్లలో వంటావార్పు చేసుకుని కుటుంబ సమేతంగా సహపంక్తి భోజనాలు చేశారు. అమ్మవారిని ఆదివారం ఒక్కరోజు సుమారు 20 వేల మంది భక్తులు దర్శించుకోగా ఆలయానికి వివిధ విభాగాల ద్వారా రూ.4.45 లక్షల ఆదాయం సమకూరినట్లు ఆలయ అధికారులు తెలిపారు. భక్తుల సౌకర్యార్థం ఆలయ ఈవో కె.విశ్వనాథరాజు ప్రత్యేక ఏర్పాట్లు చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు.



ఆరు బయట వంటలు

అంతర్వేది ఆలయంలో హైకోర్టు న్యాయమూర్తి పూజలు



న్యాయమూర్తికి స్వాగతం పలుకుతున్న అర్చకులు, అధికారులు

అంతర్వేది, జూన్ 16: అంతర్వేదిలో కొలువై ఉన్న శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయానికి ఆదివారం ఆంధ్రప్రదేశ్ హైకోర్టు జస్టిస్ టి.మల్లికార్జునరావు విచ్చేశారు. వారికి ఆలయ అర్చకులు, అధికారులు ఘన స్వాగతం పలికారు. ఆలయ ప్రదక్షిణ అనంతరం స్వామివారి అంతరాలయంలో దర్శనం నిర్వహించి వేద పండితులచే మహదాశీర్వచనం జరిపించారు. మల్లికార్జునరావు దంపతులకు ఆలయ ఏసీ సత్యనారాయణ స్వామివారి చిత్రపటం, ప్రసాదాలను అందించారు. అనంతరం ఆలయ విశిష్టత, చరిత్రలను వారికి వివరించారు.

రెండు బైక్‌లు ఢీ: బీటెక్ విద్యార్థి మృతి



శ్రీకాంత్

మారేడుమిల్లి, జూన్16: రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొన్న సంఘటనలో యువకుడు మృతి చెందాడు. ఆదివారం కాకినాడలో బీటెక్ రెండో ఏడాది చదువుతున్న శేషపు శ్రీకాంత్, కాకినాడకు చెందిన ఎం.సాయి మౌనిష్ మారేడుమిల్లి ప్రాంతం గుడిసె పర్యాటకానికి వచ్చి వెళుతుండగా మారేడుమిల్లి మండలం బోదులూరు, ఉక్కులూరు మధ్య ఎదురుగా వస్తున్న పల్సర్ బైక్‌ను ఢీకొట్టారు. ఈ ఘటనలో శ్రీకాంత్(19) అక్కడికక్కడే మృతి చెందాడు. సాయి మౌనిష్‌కు తీవ్రగాయాలు కావడంతో మారేడుమిల్లి పీహెచ్‌సీకి తరలించారు. దీనిపై మారేడుమిల్లి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

• రాజమహేంద్రవరం సిటీ/ రూరల్ • రాజానగరం • అనపర్తి • కొవ్వూరు • నిడదవోలు • గోపాలపురం

24లోగా ఓటరు జాబితాపై అభ్యంతరాలుంటే తెలపండి

రాజమహేంద్రవరం సిటీ, జూన్ 16: ఆర్యాపురం కోఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ పాలకవర్గ ఎన్నికలు వచ్చే నెల 20వ తేదీన నిర్వహిస్తున్నందున ప్రాథమిక ఓటరు జాబితాలో అభ్యంతరాలుంటే ఈ నెల 24లోగా తెలియజేయాలని బ్యాంక్ సెక్రటరీ, ముఖ్యకార్యదర్శి కెస్వరాజ్యలక్ష్మి తెలిపారు. ఈ నెల 17నుంచి బ్యాంకు బ్రాంచ్‌లలో ప్రాథమిక ఓటర్ల జాబితా అందుబాటులో ఉంచుతున్నట్టు తెలిపారు. గడువు తేదీలోగా అభ్యంతరాలు రాకపోతే తుది జాబితా ఎన్నికల అధికారికి సమర్పిస్తామని, ఎన్నికల నోటిఫికేషన్ జూలై 4న ప్రకటిస్తారని చెప్పారు.

ఏజెన్సీ సమాచారం

విలక్షణం.. విజ్జు పండూం

గిరిజన పల్లెల్లో మొదలైన భూమి పండుగ సందడి



విల్లులతో మగవారు..రేలా పాటలతో ఆడవారు

మోతుగూడెం, జూన్ 16: ఆదివాసీలు నిర్వహించే విజ్జు పండూం పండుగగా వారి సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుంది. దీనిని భూమి పండుగ అని కూడా అంటారు. విజ్జు అంటే విత్తనాలు (వంగడాలు) అని అర్థం. ఈ పండుగను ప్రతి ఏడాది జూన్ మొదటివారంలో ఆదివాసీ గ్రామంలో నిర్వహిస్తారు. మూడు నుంచి ఐదు రోజులు పాటు ఈ పండుగ సాగుతుంది. పండుగ తంతులో భాగంగా ముందుగా మహిళలు గడ్డెల వద్ద బిందెలతో నీళ్ల పోస్తారు. ఈ సమయంలో రేలా పాటలు ఆలపిస్తారు. చింతూరు, వీఆర్‌పురం, కూనవరం, ఎటపాక మండల గ్రామాల్లో పండుగను నిర్వహిస్తారు. వేటలో భాగంగా మగవారంతా అడివంతా కలియ తిరుగుతూ వారి పెంపుడు కుక్కలు కూడా తిరుగుతుంటాయి. అవి కూడా చిన్నచిన్న జంతువులను వేటాడుతుంటాయి. అంతే కాకుండా ప్రమాదకరమైన జంతువులు సమీపంలో ఉంటే వారిని వేట కుక్కలు ముందుగానే పసిగట్టి అరిచేలా యజమానులు వారికి శిక్షణ ఇస్తుంటారు

వేట పడితే ఊరికి మేలు

ఐదు రోజులు వేటలో ఏ ఒక్క చిన్న జంతువైనా వారికి వేటలో దొరికితే ఆ ఏడాది పంటలు బాగా పండుతాయన్నది వారి విశ్వాసం. వేట పడ్డ విషయాన్ని తెలుసుకున్న మహిళలు రేల పాటలు పాడుతూ మగవారికి ఎదురెళ్లి స్వాగతం చెప్పడం ఆనవాయితీ. అంతే కాకుండా ఎవరి విల్లంబునకు గుర్రై వేట పడిందో వారిని వీరుడిగా కొలుస్తూ రేల పాటలు పాడుతూ ఆ వ్యక్తికి అడవి పూలతో కట్టిన దండను వేసి ఊర్లోకి తీసుకొస్తారు వేటలో పడ్డ జంతువుని మోసుకొచ్చి ఆ ఊరిలో ఉన్న ముత్యాలమ్మ చెట్టు వద్ద ఉంచి పూజలు చేస్తుంటారు. పసుపు, కుంకుమ కలిపిన నీటిని ముత్యాలమ్మ చెట్టు చుట్టూ పోస్తూ రేల పాటలు పాడుతుంటారు. గ్రామ పెద్దలైన పటేలు, పూజా, వేపారి (గ్రామపెద్దల్లో ఒకరు) ముత్యాలమ్మ చెట్టు వద్ద పూజలు చేస్తారు. చివరిగా ఆ జంతువుని కోసి ఊర్లోని కుటుంబాలన్నీ భాగాలుగా పంచుకుంటారు. ఇక ఎవరి చేతిలో వేట పడింత ఆ వ్యక్తికి ఆ జంతువుకి చెందిన కొమ్ములు బహుమతిగా ఇస్తారు వేట ముగిసిన తర్వాతనే ఊరంతా వ్యవసాయ పనులకు ఉపక్రమిస్తుంటారు.

ఇప్పటికైనా నిర్వాసితుల సమస్యలు పరిష్కారమయ్యేనా?

దేవీపట్నం, జూన్ 16: మండలంలో సుమారు 44 గ్రామాలు పోలవరం ప్రాజెక్టులో ముంపునకు గురయ్యాయి. వైసీపీ ప్రభుత్వ హయాంలో నిర్వాసితుల సమస్యలను పట్టించుకునే నాథుడే కరువయ్యాడు. గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో సుమారు 40 గ్రామాలకు గృహ నిర్మాణం, గిరిజనులకు భూమికి భూమి అందజేశారు. అప్పుడు అర్హులుగా గుర్తించిన నిర్వాసితులకు 2021 వైసీపీ ప్రభుత్వంలో ప్యాకేజీ రూపేణా అకౌంట్లలో జమ చేశారు. అయితే వైసీపీ హయాంలో నిర్వాసితులకు ఇచ్చిన హామీల్లో ఏదీ నెరవేర్చలేదు. ఒక్క ఇళ్లు కట్టలేదు ఒక్క రోడ్డు వేసిన పాపానికి పోలేదు. 44 గ్రామాల్లో సుమారు 1200 మంది అర్హులుగా ఉండి అన్ని పత్రాలు సక్రమంగా ఉన్న ఏ ఒక్క నిర్వాసితుడిని అర్హత జాబితాలో చేర్చలేదు. గిరిజన, గిరిజనేతర నిర్వాసిత రైతుల్లో కొంత మందికి భూనష్ట పరిహారం ఇవ్వలేదు. దేవీపట్నం, పూడిపల్లి గ్రామాలకు ఇప్పటికీ గృహాలు ఏర్పాటు చేయలేదు. సుమారు వెయ్యి కుటుంబాలు బయట గ్రామాల్లో మూడు సంవత్సరాల నుంచి అద్దెకుంటున్నారు. అయితే సోమవారం సీఎం చంద్రబాబు పోలవరం పర్యటనకు వస్తున్న సందర్భంగా నిర్వాసితుల సమస్యలపై ఏమైనా చర్యలు తీసుకుంటారేమోనని బాధితులు వెయ్యి కళ్లతో ఎదురుచూస్తున్నారు. ఐదేళ్ల పాటు ఏఒక్క పని ముందుకు వెళ్లకపోవడంతో సీఎం చంద్రబాబు రాకతో పనులు జరిగే అవకాశాలున్నట్లు తెలుస్తుంది.

హోం మంత్రిని కలిసిన ఎమ్మెల్యే శిరీష



రాజవొమ్మంగి జూన్ 16: రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనితను ఆదివారం రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి, ఆమె భర్త తెలుగు యువత నియోజకవర్గ అధ్యక్షుడు మఠం విజయ భాస్కర్ మర్యాదపూర్వకంగా కలిశారు. హోం మంత్రిగా అనిత ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత మొదటిసారి ఆమెను విశాఖపట్నంలో రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి కలిసి శుభాకాంక్షలు తెలిపారు. రంపచోడవరం నియోజకవర్గంలోని సమస్యలను హోం మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. రంపచోడవరం నియోజకవర్గ అభివృద్ధికి, నియోజకవర్గంలోని సమస్యల పరిష్కారానికి హోం మంత్రి అనిత కృషి చేస్తానని తెలిపినట్లు ఎమ్మెల్యే శిరీషాదేవి తెలిపారు.

పిడుగుపడి పది మేకలు మృతి



దేవీపట్నం, జూన్16: మండలంలో ఇందుకూరుపేట పొలాల్లో ఆదివారం మధ్యాహ్నం ఈదురుగాలులతో కూడిన వర్షం కురిసిన సమయంలో పిడుగు పడి పది మేకలు మృతిచెందాయి. గ్రామానికి చెందిన పోతుల అన్నవరానికి చెందిన మేకలు పొలంలో గడ్డి మేస్తుండగా ఒక్కసారిగా పిడుగుపడి అక్కడికక్కడే ప్రాణాలు విడిచాయి. ఈ మేకలపైనే తమ జీవనోపాధి ఉందని నష్టపరిహారం అందజేయాలని రైతు కోరుతున్నాడు. అదే విధంగా పిడుగు ధాటికి గ్రామంలో పలు ఎలక్ట్రానిక్ వస్తువులు కాలిపోయాయి.

గాలి దుమారానికి కూలిన చెట్లు

వరరామచంద్రాపురం, జూన్ 16: గాలి, వాన ఆదివారం సాయంత్రం బీభత్సం సృష్టించింది. మండలంలోని పలుచోట్ల రేకుల ఇళ్లపై, మరుగుదొడ్లపై గాలి,వాన బీభత్సానికి చెట్లు విరిగి పడడంతో పూర్తిగా కూలిపోయాయి. మండల కేంద్రమైన వీఆర్‌పురం సంత సముదాయం దగ్గర విద్యుత్ స్తంభాలు రోడ్డుపై విరిగిపడ్డాయి. మండల పరిధిలోని రాజుపేట గ్రామంలో ఓ యింటిపై చెట్టు పడడంతో పూర్తిగా దెబ్బతిన్నాయి.. వీఆర్‌పురంలో పలుచోట్ల చెట్లు విరిగిపడ్డాయి. విద్యుత్ తీగలు తెగడంతో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది.

పిడుగుపడి తాటాకిళ్లు దగ్ధం



చింతూరు,జూన్ 16: చింతూరు మండలం, కాటుకపల్లి గ్రామంలో తాటాకిళ్లపై పిడుగుపడి పూర్తిగా దగ్ధమైంది. మధ్యాహ్నం ఉరుములు, మెరుపులతో వర్షం కురిసింది. ఈ సమయంలో గ్రామానికి చెందిన సొడే నాంచారి తాటాకు ఇంటిపై ఒక్కసారిగా పిడుగు పడి మంటలు అంటుకున్నాయి. ఇదే సమయంలో ఆఇ ంట్లో ఉన్న నాంచారి కుమారుడు వినోద్, కోడలు లక్ష్మితో పాటు వారి ఆరునెలల పాపను తీసుకుని, అప్రమత్తమై వెంటనే ప్రాణభయంతో ఇంట్లో నుంచి పరుగున బయటకు వచ్చారు. అప్పటికే ఇళ్లు కాలిపోతూ ఉండడంతో కొన్ని వస్తువులను బయటకు తీశారు. ఇంట్లోని రూ 50 వేల నగదు, బంగారు చైన్‌తో పాటు గృహోపకరణాలు, ఇతర వస్తువులు పూర్తిగా కాలిపోయాయని బాధితులు తెలిపారు. సుమారు రూ 2.50 లక్షల వరకు ఆస్తినష్టం జరిగినట్లు బాధితులు పేర్కొన్నారు. రెవెన్యూ సిబ్బంది నష్టాన్ని అంచనా వేశారు.

వై.రామవరం ఎంపీడీవోగా బాపన్నదొర

వై.రామవరం, జూన్16: వై.రామవరం ఎంపీడీవోగా కె.బాపన్నదొరను ఉన్నతాధికారులు నియమించారు. సార్వత్రిక ఎన్నికలకు ముందు ఎంపీడీవోగా నియామకమైన రవికిషోర్ సెలవుపై వెళ్లడంతో బాపన్నదొరను ఎంపీడీవోగా బదిలీ చేశారు. గతంలో ఆయన వై.రామవరం ఎంపీడీవోగా పనిచేశారు. ప్రస్తుతం ఎటపాక అడ్మినిస్ట్రేషన్ అధికారిగాను, రంపచోడవరం ఇన్‌చార్జి డీఎల్‌డీవో పనిచేస్తూ ఇక్కడికి ఎంపీడీవోగా బదిలీ అయ్యారు.

రోడ్డుపై కోట్లు పోశారు!

కోట్లాది రూపాయలు నేలపాలు

- సాగని చినకొండేపూడి-నాగంపల్లి రోడ్డు పనులు
- రహదారిని వెడల్పు చేసి వదిలేసిన వైనం
- శిథిలావస్థలో రోడ్డు.. ప్రమాదకరంగా కల్వర్టులు



వెడల్పు చేసిన చినకొండేపూడి - నాగంపల్లి రోడ్డు

సీతానగరం, జూన్ 16: మండలంలో పలు అభివృద్ధి పనులు ముందుకు సాగడం లేదు. ఆరంభ శూరత్వం లాగా పనులు ప్రారంభించి కోట్లాది రూపాయలు ఖర్చుచేసి తదుపరి నిధులు మంజూరు కాక పనులు నిలిపివేసిన దాఖలాలు ఎన్నో. ఇందులో చినకొండేపూడి-నాగంపల్లి రోడ్డు. 8కి.మీ పొడవు వున్న ఈ రోడ్డుకు వైసీపీ ప్రభుత్వం రూ.16 కోట్ల అంచనా వ్యయంతో పనులు ప్రారంభించింది. ఈ రోడ్డు పనుల కోసం రోడ్డు పక్కన దారి వెంబడి ఉన్న చెట్లను నరికివేసారు. నరికిన చెట్లుకు సంబంధించి పుల్ల ఏం చేసారో



పనులు పూర్తి కాకుండానే శిథిలావస్థకు చేరిన రహదారి

కూడా తెలియడం లేదు. వేలం వేశారా? లేదా? అనే విషయాలు తెలియజేయవలసి ఉంది. కాగా రోడ్డు వెడల్పుచేసి వదిలేశారు. కానీ బీటీ రోడ్డు వేయకుండా వదిలేసారు. ఇదే రోడ్డులో శిథిలావస్థకు చేరుకుని ప్రమాదకరంగా మారిన కల్వర్టును నిర్మించకుండా వదిలేశారు. ఇప్పటికి సుమారు రూ.2 కోట్ల ఖర్చు చేసినట్టు తెలుస్తోంది. రోడ్డు కూడా పాడవడంతో ప్రయాణికులు ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ రోడ్డు పనులు ప్రారంభించి సుమారు రెండు సంవత్సరాలు కావస్తోంది. సుమారు రెండు కోట్లు ఖర్చు చేసినప్పటికీ పాలకులు పట్టించుకోకపోవడంతో పనులు నిలిచిపోయాయి. ప్రజాధనం వృధాగా పోయింది. వర్షాకాలం వస్తే ఈ రోడ్డులో ప్రయాణం నరకమే. భారీ వర్షాలు వస్తే కల్వర్టు వద్ద నీరు రోడ్డు పైనుంచి వెళుతోంది. దీంతో నాగంపల్లి, చీపురుపల్లి, అచ్చియ్యపాలెం గ్రామాలతో మండల కేంద్రానికి రాకపోకలు నిలిచిపోతాయి. వ్యవసాయ ప్రాంతం కావడంతో పొలాలకు విత్తనాలు, ఎరువులు తీసుకెళ్లే రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ప్రస్తుత ప్రభుత్వం స్పందించి ఈ రోడ్డు పనులు పూర్తి చేయాలని ప్రజలు కోరుతున్నారు. ఈ విషయమై ఆర్‌అండ్‌బీ జేఈ వెంకన్నబాబును వివరణ కోరగా చినకొండేపూడి-నాగంపల్లి రోడ్డుకు రూ.16 కోట్లు మంజూరైందని, ఇంతవరకు ఎంత ఖర్చుచేసారో తెలియదన్నారు. ఇంతకు ముందు ఉన్న జేఈ ఈ పనులు చూసేవారని అన్నారు. కాగా తదుపరి గ్రాంటు మంజూరు కాకపోవడంతో పనులు నిలిచిపోయినట్టు ఆయన తెలిపారు.

క్వారీ సెంటర్‌లో ఎన్టీఆర్ విగ్రహం ఏర్పాటు చేస్తాం

- స్థల పరిశీలన చేసిన ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్

రాజమహేంద్రవరం సిటీ, జూన్ 16: రాజమహేంద్రవరం క్వారీసెంటర్‌లో టీడీపీ వ్యవస్థాపకుడు దివంగత ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. ఈ మేరకు ఆదివారం ఎస్ఈ జి.పాండురంగారావుతో కలిసి క్వారీసెంటర్‌లో స్థల పరిశీలన చేశారు. విగ్రహాల సముదాయంలో ఎన్టీఆర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయడంపై అధికారులతో చర్చించారు. ప్రస్తుతం ఆ సెంటర్‌లో అంబేడ్కర్, మాజీమంత్రి బత్తిన సుబ్బారావు, బీఎస్పీ వ్యవస్థాపకుడు కాన్షీరాం, జ్యోతిరావు పూలే విగ్రహాలున్నాయి. ఆ విగ్రహాల చెంతనే ఎన్టీఆర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే అన్నారు. ఆయన వెంట టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కాశి నవీన్‌కుమార్, నక్కా దేవివరప్రసాద్, యిన్నమూరి దీపు, కొయ్యల రమణ, మొకమాటి సత్యనారాయణ , కప్పల వెలుగుకుమారి తదితరులు ఉన్నారు.



క్వారీ సెంటర్‌లో స్థల పరిశీలన చేస్తున్న ఎమ్మెల్యే ఆదిరెడ్డి



ఎస్పీని కలిసిన ఎమ్మెల్యే

జిల్లా ఎస్పీ పి.జగదీశ్‌ను స్థానిక ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఎస్పీకి మొక్కను అందించారు. అనంతరం రాజమహేంద్రవరంలో శాంతిభద్రతలకు సంబంధించిన అంశాలపై చర్చించారు.

ఎమ్మెల్యేకు భట్రాజుల అభినందన

రాజమహేంద్రవరం ఎమ్మెల్యేగా భారీవిజయాన్ని కైవసం చేసుకున్న ఆదిరెడ్డి శ్రీనివాస్‌ను ఆదివారం ఆయన కార్యాలయంలో జిల్లా భట్రాజుల సంఘం మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి సత్కరిం చారు. ఈ కార్యక్రమంలో భట్రాజు సంఘం అధ్యక్షుడు శ్రీనివాసరాజు,కార్యదర్శి చల్లగాలి వెంకటరామరాజు, లోల భట్టు భగీరథరాజు, కార్యభట్టు రవీంద్రరాజు, భల్లం పరమహంసరాజు అభినందనలు తెలిపారు.

వైసీపీ ప్రభుత్వంలో మోసపోయాం

- బలవంతంగా రాజీనామాలు ..మా పోస్టులు ఇప్పించండి
- ఎమ్మెల్యే నల్లమిల్లికి మొరపెట్టుకున్న పెదపూడి వలంటీర్లు



రంగంపేట: దొడ్డిగుంటలో లక్ష్మీహోమం వద్ద నాయకులతో ఎమ్మెల్యే నల్లమిల్లి

అనపర్తి, జూన్ 16: వైసీపీ ప్రభుత్వం తమను మోసగించిందని, బలవంతంగా రాజీనామాలు చేయించారని, తిరిగి తమ పోస్టులు ఇప్పించాలంటూ పెదపూడికి చెందిన వలంటీర్లు ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డికి మొరపెట్టుకున్నారు. ఆదివారం మండలంలోని రామవరంలో ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపేందుకు వచ్చిన పెదపూడి వలంటీర్లు తమ గోడును వెళ్లబోసుకున్నారు. ఎన్నికల ముందు తమతో రాజీనామాలు చేయించారని, తప్పని పరిస్థితుల్లో చేశామని, తమ పోస్టులు తిరిగి ఇవ్వాలని పేర్కొన్నారు. నల్లమిల్లి మాట్లాడుతూ వలంటీర్ల వ్యవస్థపై ప్రభుత్వం ప్రకటన విడుదల చేస్తుందని, అప్పటి వరకు వేచి ఉండాలని వారికి సూచించారు. గొల్లలమామిడాడలోని సూర్యనారాయణమూర్తి ఆలయంలో ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి మహాలక్ష్మి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే అనపర్తి మండలం లక్ష్మీనరసాపురంలోని గణపతి ఆలయంలో టీడీపీ నాయకులు నిర్వహించిన పూజల్లో పాల్గొని స్వామిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా గ్రామంలోని కూటమి కార్యకర్తలు ఎమ్మెల్యే నల్లమిల్లిని సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఇదిలా ఉండగా ఫాదర్స్ డే సందర్భంగా రామవరంలో ఎమ్మెల్యే నల్లమిల్లి తనయుడు మనోజ్‌రెడ్డి ఫాదర్స్ డే వేడుకలు నిర్వహించారు. మిత్రులతో కలిసి తండ్రి రామకృష్ణారెడ్డితో కేక్ కట్ చేయించి, శుభాకాంక్షలు తెలిపారు.

మొక్కు తీర్చుకున్న టీడీపీ నాయకుడు

రంగంపేట, జూన్ 16: ఎమ్మెల్యేగా నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అత్యధిక మెజారిటీతో విజయం సాధించడంతో మండలంలోని దొడ్డిగుంట గ్రామంలో టీడీపీ నాయకుడు వెలమర్తి సుధాకర్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన లక్ష్మీహోమంలో ఎమ్మెల్యే నల్లమిల్లి పాల్గొని అమ్మవారికి పూజలు చేశారు. అలాగే తనను గెలిపించినందుకు అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఆయనను సుధాకర్ దంపతులు సత్కరించారు. అలాగే సింగంపల్లిలో శనివారం రాత్రి జాతర సందర్భంగా ఎమ్మెల్యే నల్లమిల్లి శ్రీగుబ్బాలమ్మను దర్శించుకున్నారు. కార్యక్రమంలో టీడీపీ మండలాధ్యక్షుడు వెలుగుబంటి సత్తిబాబు, సిరసపల్లి నాగేశ్వరరావు, కొమ్మన రాంబాబు పాల్గొన్నారు.

ఆలయాల భూములు ఆక్రమిస్తే సహించం

ఎమ్మెల్యే బత్తుల

కోరుకొండ, జూన్ 16: దేవాలయాల భూములను, ఆస్తులను అన్యాక్రాంతం కాకుండా చూడాలని, ఎవరైనా భూములను ఆక్రమిస్తే సహించేది లేదని ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ దేవదాయ ధర్మదాయ శాఖ అధికారులకు సూచించారు. నియోజకవర్గంలోని 17 దేవాలయాలు, 2 సత్రాలకు సంబంధించి ఆస్తులను పరిరక్షించి దాతల ఆశయాలను కాపాడాలన్నారు. ఈ మేరకు దేవాదాయ ధర్మదాయ శాఖ అధికారులతో ఆదివారం సమీక్షించారు. దేవుడుకు సంబంధించిన భూముల విషయంలో ఏ మాత్రం రాజీ పడవద్దన్నారు. కోరుకొండ శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయానికి సంబంధించిన ఆస్తులు, భూముల వివరాలు అడిగి తెలుసుకున్నారు. అలాగే సీతానగరం, రాజానగరం మండలాల్లో ఎండోమెంట్ పరిధిలో ఉన్న ఆలయాలు, అక్కడ నెలకొన్న పరిస్థితులను దేవదాయ ధర్మదాయ శాఖ డిప్యూటీ కమిషనర్ రమేష్ బాబు ఎమ్మెల్యేకు వివరించారు. కోరుకొండ దేవస్థానం పనుల ప్రగతిని సమీక్షిస్తూ పనులు సత్వరం పూర్తి చేయాలని, ఈ విషయంలో ఏమైనా అడ్డంకులుంటే తన దృష్టికి తీసుకురావాలన్నారు. కోరుకొండ రంగనాథస్వామి ఆలయం జీర్ణోద్ధరణ పనులను, డార్మెటరీ నిర్మాణ విషయాలను అధికారులు ఎమ్మెల్యేకు వివరించారు. లక్ష్మీనరసింహస్వామి వారి అంతరాలయంలో నీరు రావడంపై ఎమ్మెల్యే ప్రశ్నించగా పనులు జరుగుతున్నాయని అధికారులు తెలిపారు. రుడా చేపట్టిన పుష్కరిణి పనులు సత్వరం పూర్తి చేయాలన్నారు. శ్రీవాణి ట్రస్టు ద్వారా జరుగుతున్న ఆలయాల నిర్మాణ ప్రగతిని, వివిధ దశల్లో ఉన్న 22 ఆలయాల నిర్మాణ పనులు వేగవంతం చేయాలన్నారు. మిగిలిన ఆలయాలకు అవసరమైన నిధులు శ్రీవాణి ట్రస్టు ద్వారా సాధించేందుకు ప్రభుత్వం దృష్టికి తీసుకెళతామన్నారు. సమీక్షలో అన్నవరం దేవస్థానం డీఈ ఉదయ్‌కుమార్, పలు ఆలయాల ఈవోలు పాల్గొన్నారు.

బీవీఆర్‌కు ప్రొటోకాల్‌తో కూడిన పదవి ఇవ్వాలి

కోరుకొండ, జూన్ 16: నియోజకవర్గంలో నిరుత్సాహంగా ఉన్న టీడీపీ క్యాడర్‌లో ఉత్సాహం నింపి ఎన్నికలకు సిద్ధం చేసిన ఇన్‌చార్జ్ బొడ్డు వెంకటరమణ చౌదరికి ప్రోటోకాల్‌తో కూడిన పదవిని కట్టబెట్టాలని పలువురు సీనియర్లు డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆదివారం సాయంత్రం వారు బూరుగుపూడి టీడీపీ కార్యాలయం వద్ద సమావేశమయ్యారు. టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడిగా పల్లా శ్రీనివాసరావు యాదవ్‌కు ఇవ్వడం పట్ల హర్షం వ్యక్తంచేశారు. ఆయన నాయకత్వంలో పార్టీ మరింత బలపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి తనకాల నాగేశ్వరరావు, కంటే కేశవరావు, మళ్ల అప్పలనర్సారావు, అడపా వీరబాబు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం



కడియం, జూన్ 16: కడియపులంక ఉన్నత పాఠశాలలో 1989-90 సంవత్సరంలో పదో తరగతి చదివిన విద్యార్థులు సమ్మేళనం ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా ఒకరినొకరు యోగక్షేమాలు తెలుసుకున్నారు. ఆనాటి అల్లరి చేష్టలను, మధురానుభూతులను గుర్తు చేసుకున్నారు. ఉపాధ్యాయులు టీఎస్‌కే దుర్గాప్రసాద్, కె.వెంకట్రావు, ఎస్.దైవాశ్వీరాదం, టీవీ నాగరత్నంలను సత్కరించారు. అలాగే పాఠశాలకు రూ.70 వేలు విలువైన సౌండ్‌సిస్టమ్, 40 కుర్చీలను బహూకరించారు.

ప్రపంచ వృద్ధుల వేధింపుల నివారణ దినం

రాజమహేంద్రవరం కల్చరల్, జూన్ 16: డాక్టర్ ఏబీ నాగేశ్వరారావు పార్క్‌లో ఉన్న సీనియర్ సిటిజన్స్ ప్రజాసంక్షేమ వేదికలో ఆదివారం ప్రపంచ వృద్ధుల వేధింపుల నివారణ దినాన్ని ఆనంద్‌నగర్, లాలాచెరువు సీనియర్ సిటిజన్స్ సంఘాలు సంయుక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు సభ్యులు వృద్ధుల సమస్యలు, చట్టంలోని అంశాలపై ప్రస్తావించారు. కార్యదర్శి కేకే సంజీవరావు మాట్లాడుతూ వృద్ధుల పట్ల గౌరవం పెంచేలా స్కూల్స్ కాలేజీలకు వెళ్లి స్టూడెంట్స్‌కు అవగాహన కలిగించాలన్నారు. మురపాక వీర్రాజు మాట్లాడుతూ తల్లిదండ్రులు అనేక కుటుంబాల్లో వివక్షతకు గురవుతున్నారన్నారు. కార్యక్రమంలో అశోక్‌కుమార్ జైన్, మహంతి లక్ష్మణరావు, కాసాని శంకరరావు, బండి నరేంద్ర బాబు, మారిశెట్టి సత్యనారాయణ, యం.పార్వతి, యస్.అనంతలక్ష్మి, జి.అప్పారావు పాల్గొన్నారు.

యోగా ఆవశ్యకతను తెలుపుతూ బైక్ ర్యాలీ

రాజమహేంద్రవరం కల్చరల్, జూన్ 16: ఇంటర్నేషనల్ యోగా డే సందర్భంగా యోగా ఆవశ్యకతను తెలుపుతూ భారత్ స్వాభిమాన్ ట్రస్టు జిల్లా శాఖ, మహిళా పతంజలి, కిసాన్ సేవా సమితి, యువ భారత్ సంయుక్తంగా ఆదివారం ఉదయం 6గంటలకు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని డాక్టర్ కర్రి రామారెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. పుష్కర్ ఘాట్ వరకు కొనసాగిన ఈ ర్యాలీలో జిల్లా భారత్ స్వాభిమాన్ ట్రస్టు ప్రెసిడెంట్ కేఎస్ శ్రీధర్‌రెడ్డి, శివకుమార్, వీరవేణి, కె.లలిత పాల్గొన్నారు.

వరాహలక్ష్మీ నృసింహస్వామికి తంజావూరు తెర వితరణ

రాజమహేంద్రవరం కల్చరల్, జూన్ 16: స్థానిక కోరుకొండ రోడ్డులో ఉన్న వరాహలక్ష్మీ నృసింహస్వామి సేవ కోసం నగరానికి చెందిన ఫైండా వీర వెంకటేశ్వరరావు(రవి) కుటుంబ సభ్యులు రూ.50 వేల విలువైన తంజావూరు పెయింటింగ్‌తో ఉన్న తెరను సమర్పించారు. ఆదివారం ఫైండా వెంకటేశ్వరరావు కుటుంబ సభ్యులు స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు, అర్చకులు, బంధువులు, స్నేహితులు పాల్గొన్నారు.

ఆధారాలున్నా అదుపులోకి తీసుకోలేదు!

- యువకుడి బలవన్మరణం కేసు పురోగతిపై విమర్శలు
- న్యాయ సలహా తీసుకుంటున్న పోలీసులు

రాజమహేంద్రవరం, జూన్ 16(ఆంధ్రజ్యోతి): రైల్వే క్వార్టర్స్‌కి చెందిన గందూరి శ్రీకాంత్(30) బలవన్మరణం కేసులో 48గంటలు దాటినా నిందితులను పోలీసులు అదుపులోకి తీసుకోలేదు. షెల్టాన్ హోటల్ సమీపంలోని ఓ పెట్రోలు బంకులో పని చేస్తూ శనివారం ఉదయం ఉరి వేసుకున్న విషయం విదితమే. అయితే, మృతుడి వద్ద లభించిన సూసైడ్ నోట్ అతడే రాసిందా? లేక ఎవరైనా రాసి అతడి చేతిలో ఉంచారా? అనే అంశాలను నిర్ధారణ చేసుకోవడానికి సూసైడ్ నోట్‌ని ఫోరెన్సిక్ ల్యాబ్‌కి పంపించారు. అలాగే పోలీసులు న్యాయ సలహా కూడా తీసుకుంటున్నారు. అయితే.. సూసైడ్ నోట్‌లో తన చావుకు ఫలానా వ్యక్తి కారణమని స్పష్టంగా రాసి ఉంది. యజమాని వద్ద పెట్టుబడి పెట్టిన సొమ్ము ఇవ్వకుండా ఇబ్బంది పెట్టడంతోనే తన బిడ్డ మనస్తాపానికి గురై ప్రాణాలు తీసుకున్నాడని శ్రీకాంత్ తల్లి కూడా స్టేట్‌మెంట్‌లో పేర్కొన్నారు. మీడియాకు కూడా అదే విషయాన్ని చెప్పారు. స్నేహితుల నోటా అదే మాట వినిపించింది. కానీ సూసైడ్ నోట్‌లో పేర్కొన్న వ్యక్తి పలుకుబడి, ధనవంతుడు కావడంతో అరెస్టు చేయడానికి తాత్సారం జరుగుతోందనే ఆరోపణలు వినవస్తున్నాయి. శ్రీకాంత్ చనిపోయి రెండు రోజులు దాటిపోయినా నిందితులను పోలీసులు అదుపులోకి తీసుకోలేకపోవడంపై విమర్శలున్నాయి. పరిస్థితులు గమనిస్తే నిందితుడు అరెస్టు కాకుండా ముందస్తు బెయిల్ తీసుకొనే సమయాన్ని ఉద్దేశపూర్వకంగా ఇస్తున్నారనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. సామాన్యులైతే అరెస్టు చేయడానికి ఇంత సమయం తీసుకుంటారా? అని పలువురు ప్రశ్నిస్తున్నారు.

ఎంపీ ఎమ్మెల్యేల చర్చ



ఎంపీ పురందేశ్వరితో కలిసి నగర అభివృద్ధిపై చర్చిస్తున్న ఎమ్మెల్యే ఆదిరెడ్డి

రాజమహేంద్రవరం సిటీ, జూన్ 16: రాజమహేంద్రవరం అభివృద్ధిపై ఎంపీ పురందేశ్వరి, ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్‌లు నగరపాలక సంస్థ ఎస్ఈ జి పాండురంగారావుతో కలిసి చర్చించారు. ఎంపీ పురందేశ్వరిని ఆదివారం మరాద్యపూర్వకంగా ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్, జనసేన నగర ఇన్‌చార్జి అనుశ్రీ సత్యనారాయణ కలిసి నగరంలో చేపట్టాల్సిన పనులపై చర్చించారు.

గోరంట్ల నివాసంలో మంత్రి దుర్గేష్‌కు తేనీటి విందు



మంత్రి దుర్గేష్‌కు పుష్పగుచ్ఛంతో స్వాగతం పలుకుతున్న గోరంట్ల, కుమార్తె శిరీష

రాజమహేంద్రవరం సిటీ, జూన్ 16: రాజమహేంద్రవరం రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్యచౌదరి తన నివాసంలో మంత్రి కందుల దుర్గేష్‌కు తేనీటి విందు ఇచ్చారు. గోరంట్ల నివాసానికి ఆదివారం ఉదయం మంత్రి దుర్గేష్ వెళ్లారు. మంత్రికి గోరంట్ల ఆయన కుమార్తె కంఠమనేని శిరీష పుష్పగుచ్ఛంతో సాదరంగా స్వాగతం పలికి శాలువాతో సత్కరించారు. మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు, జనసేన నగర ఇన్‌చార్జి అనుశ్రీ సత్యనారాయణ రాజమహేంద్రవరంలోని దుర్గేష్ నివాసానికి వెళ్లి పుష్పగుచ్ఛం అందించి అభినందనలు తెలిపారు.

జిల్లాను పర్యాటకంగా అభివృద్ధి చేయండి

రాజమహేంద్రవరం రూరల్, జూన్ 16: జిల్లాను అందులోను ముఖ్యంగా రాజమహేంద్రవరాన్ని పర్యాటకంగా అభివృద్ధి చేయాలని అడ్వకేట్స్ వెల్ఫేర్ సొసైటీ రాష్ట్ర అధ్యక్షుడు గొట్టిముక్కల అనంతరావు, రాష్ట్రప్రధాన కార్యదర్శి దర్నాలకోట వెంకటేశ్వరావు పర్యాటకశాఖ మంత్రి కందుల దుర్గేష్‌ను కోరారు. మంత్రిగా బాధ్యతలు స్వీకరించి రాజమహేంద్రవరం వచ్చిన దుర్గేష్‌ను వారు ఆదివారం మర్యాదపూర్వకంగా కలిసి సత్కరించారు. నగరం చరిత్ర తెలిసిన ఈ ప్రాంత వాసిగా రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో అభివృద్ధి చేయాలన్నారు. కార్యక్రమంలో పెదగాడి శివాజీ, దాసరి శశిమహంత్ పాల్గొన్నారు.

పారిశ్రామికవేత్త పాండురంగారెడ్డి సంతాప సభ

బిక్కవోలు జూన్ 16: ప్రముఖ పారిశ్రామికవేత్త మురళీమోహన బాయిల్డ్ రైస్‌మిల్ అధినేత చింతా పాండురంగారెడ్డి చిరస్మరణీయుడని పలువురు వక్తలు పేర్కొన్నారు. ఆయన అకాల మరణం పట్ల ఆదివారం మండలంలోని బలభద్రపురం సాయిరామ్ మందిర్‌లో సంతాప సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ పాండురంగారెడ్డి అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ యువ వ్యాపారవేత్తలకు ఆదర్శంగా నిలిచారన్నారు. పలువురు పారిశ్రామికవేత్తలు, రైస్‌మిల్లర్లు, సాయి మందిర్ సభ్యులు పాల్గొన్నారు.

ఆర్ఎస్ఎస్ సమావేశానికి కేంద్ర సహాయ మంత్రి

రాజమహేంద్రవరం అర్బన్, జూన్ 16: రాజమహేంద్రవరంలోని ఒక హోటల్‌లో ఆదివారం జరిగిన ఆర్ఎస్ఎస్ గోదావరి విభాగ్ సమావేశానికి కేంద్ర ఉక్కు, పరిశ్రమలశాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ విచ్చేశారు. ఈ సందర్భంగా బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యుడు సోము వీర్రాజు మర్యాదపూర్వకంగా కలిశారు. శ్రీనివాసవర్మకు శుభాకాంక్షలు తెలిపారు.

సినిమా గైడ్

(రాజమహేంద్రవరం)

శ్యామల	: హరోంహర
సూర్యామినీ	: చందు చాంపియన్
సూర్యాప్యాలస్	: హరోంహర
స్వామి	: మహరాజ
శివజ్యోతి	: యేవమ్, సత్యభామ
అనుశ్రీ(సాయికృష్ణ)	: మనమే
రాజా	: బ్యాడ్ బాయ్స్
ఊర్వశి	: రాజధాని రౌడీ
రంభ	: ఇంద్రాణి
మేనక	: సత్యభామ
అప్సర	: గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి
కుమారి	: మ్యూజిక్ షాప్ మూర్తి
వీఎస్ మహల్(నామవరం)	: హరోంహర
మురళీకృష్ణ(ధవళేశ్వరం)	: మ్యూజిక్ షాప్ మూర్తి
వెంకటసూర్య(కడియం)	: హరోంహర
సత్యగౌరి (అనపర్తి)	: హరోంహర
సూర్యశ్రీ (అనపర్తి)	: ఆ ఒక్కటీ అడక్కు
ఫార్చ్యూన్ సినిమాస్(రాజానగరం)	: మహరాజ
రామకృష్ణ(కోరుకొండ)	: ----
గీతాసినిమాస్ (సీతానగరం)	: హరోంహర
శ్రీనివాస (గోకవరం)	: హరోంహర
టీడీ సినీ మ్యాక్స్ (గోకవరం)	: ---
లలితామహల్(రంపచోడవరం)	: హరోంహర
నవయుగ(చింతూరు)	: ఆ ఒక్కటీ అడక్కు



గోవధపై నిబంధనలు అతిక్రమించొద్దు : ఎస్పీ



రాజమహేంద్రవరం,జూన్ 16(ఆంధ్రజ్యోతి): బక్రీద్ సందర్భంగా సోమవారం జిల్లాలో కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాట్లు చేశామని, మతసా మరస్యానికి భంగం కలిగించే విధంగా ఎవరు ప్రవర్తించినా కఠిన చర్యలు తప్పవని ఎస్పీ జగదీశ్ హెచ్చరించారు. శాంతి భద్రతల పరిరక్షణకు అందరూ సహకరించాలని కోరారు. ప్రశాంత వాతావరణంలో బక్రీద్ జరుపుకోవాలన్నారు.రెచ్చగొట్టే ప్రసంగాలు చేసినా, సోషల్ మీడియాలో అసభ్యకర పోస్టులు పెట్టినా చట్ట ప్రకారం చర్యలకు ఉపక్రమిస్తామని చెప్పారు. జంతువుల అక్రమ రవాణా, గోవధ విషయంలో హైకోర్టు ఆదేశాలు, చట్టపరమైన నిబంధ నలను ఉల్లంఘించ రాదన్నారు.ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను స్వీకరించి ఆయా చట్టాల ప్రకారం చర్యలు తీసుకోవడానికి డీఎస్పీ(క్రైమ్స్) కె.శ్రీనివాస మూర్తిని నోడల్ అధికారిగా నియమించామన్నారు. గోవధ, పశువుల అక్రమ రవాణా సమాచారం తెలిసిన వారు పోలీస్ కంట్రోల్ రూం వాట్సప్ నెం 91548 80083, డయల్ 112/100, నోడల్ అధికారి ఫోన్ నెం 9490760844కి వివరాలు తెలియజేయవచ్చని ఎస్పీ పేర్కొన్నారు. ముస్లిం సోదర సోదరీమ ణులకు బక్రీద్ శుభాకాంక్షలు తెలుపుతున్నామన్నారు.

మీ సేవలు అందక ఇక్కట్లు

రాజమహేంద్రవరం రూరల్, జూన్ 16: జిల్లా వ్యాప్తంగా ఉన్న మీ సేవల్లో పౌరసేవలు నిలిచిపోయాయి. మీ సేవల్లో సాఫ్ట్‌వేర్ లాగిన్ సమస్యలతో గత 20 రోజులుగా నిర్వాహకులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వివిధ రకాల సేవలకు ఆన్‌లైన్ అప్లికేషన్లకు వెసులుబాటు ఇచ్చినట్టే ఇచ్చి వాటికి సంబంధించిన నగదు జమ చేసేలోగా మళ్లీ కట్ అవుతుంది. దీంతో ప్రజలకు సేవలు అందడంలేదు. కొన్ని సచివాలయాల్లో మాత్రమే సేవల ందుతున్నాయి. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ఉన్న మీ సేవ కేంద్రాల్లో ఇబ్బందులు తలెత్తుతున్నాయి.సమస్యలను పరిష్కరిస్తే విద్యార్థులకు అందించాల్సిన సర్టిఫికెట్లు,ఆన్‌లైన్ సేవలకు ఇబ్బంది ఉండదని నిర్వాహకులు చెబుతున్నారు.



పిడుగుపడి మృతిచెందిన గేదెలు



గాలులకు లేచిపోయిన చెట్టు

ఈదురుగాలుల బీభత్సం

గోపాలపురం,జూన్ 16: రుతుపవనాలు వచ్చినా భానుడు ప్రతాపం మాత్రం తగ్గలేదు..అడపాదడపా వానలు వచ్చినా పెద్దగా ప్రభావం చూపడంలేదు. ఆదివారం మధ్యాహ్నం ఈదురుగాలులు, ఉరుములు మెరుపు లతో కూడిన వర్షం కురిసింది. ఆకాశం మేఘావృతమై బలమైన ఈదురు గాలులు వీయడంతో చెట్లు నేలకొరిగాయి. గోపాలపురం శివారు జాతీయ రహదారిపై భారీ చెట్లు విరిగిపోవడంతో సుమారు 2 గంటల సేపు ట్రాఫిక్ నిలిచిపోయింది.పోలీసులు విరిగిన చెట్లను జేసీబీ సాయంతో తొలగించడంతో వాహనాల రాకపోకలు సాగాయి. ఇదిలా ఉంటే ఉరుములు మెరుపులతో కూడిన వర్షం కారణంగా పిడుగుపాటుకు గురై బీసీ కాలనీకి చెందిన మరీదు వెంకటదుర్గాప్రసాద్‌కు చెందిన రెండు చూడు గేదెలు మృతిచెందాయి.

సత్యదేవుడి దేవేరికి వజ్ర కిరీటం 6

ఇక పోలవరం పరుగులు





ముస్తాబవుతున్న పోలవరం ప్రాజెక్టు ప్రాంతం.. ఏర్పాట్లను పరిశీలిస్తున్న అధికారులు

(రాజమహేంద్రవరం-ఆంధ్రజ్యోతి)

పోలవరం ప్రాజెక్టుకు మళ్లీ కళొచ్చింది. టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టడంతో గోదావరిపై నిర్మించే పోలవరం ప్రాజెక్టు నిర్మాణంపై అంచనాలు రెట్టింపయ్యాయి. గత ప్రభుత్వంలో సోమవారం పోలవారం అని ప్రతి సోమవారం పోలవరం ప్రాజెక్టు సందర్శించి చంద్రబాబు పరుగులు పెట్టించిన సంగతి తెలిసిందే. 2019 నాటికి ఆయన 72 శాతం ప్రాజెక్టు పనులు పూర్తిచేశారు. కానీ అప్పట్లో వైసీపీ అధికారంలోకి రావడంతో ప్రాజెక్టు చతికిలపడింది. దీనిని మళ్లీ గాడిలో పెట్టడానికి కూటమి ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడు బాధ్యతలు చేపట్టిన తర్వాత తొలి పర్యటనగా పోలవరం రానున్నారు.

నేడు పోలవరం ప్రాజెక్టు సందర్శనకు చంద్రబాబు

నాడు ప్రాజెక్టు పనుల పరిస్థితి ఇదీ

పోలవరం ప్రాజెక్టుకు సంబంధించి స్పిల్‌వే పనులు పూర్తయ్యాయి. హెడ్‌వర్క్స్ పనులు 72.63 శాతం, కుడి ప్రధాన కాలువ పనులు 92.75 శాతం, ఎడమ ప్రధాన కాలువ పనులు 73.07 శాతం, భూసేకరణ, ఆర్అండ్ఆర్ ప్యాకేజీ అమలు 22.55 శాతం మాత్రమే అయ్యాయి. స్పిల్‌వే రేడియల్ గేట్ల అమరిక పూర్తయింది. రెండు కాఫర్ డ్యామ్ పనులు సుమారుగా పూర్తయ్యాయి. ఈసీఆర్ఎఫ్ డ్యామ్‌కు సంబంధించి గతంలో డయాఫ్రంవాల్ నిర్మాణం పూర్తి చేశారు. మరమ్మతులు చేస్తున్నారు. స్పిల్ ఛానల్ పనులు 88 శాతం, అప్రోచ్ ఛానల్ పనులు 79 శాతం, పైలట్ ఛానల్ పనులు 48 శాతం, లెఫ్ట్ అండ్ రైట్ అనుసంధాన పనులు 68 శాతం పూర్తయ్యాయి. చంద్రబాబు రాకతో ప్రాజెక్టుతో పాటు అన్ని పనులు చకచకా పరుగులు తీయనున్నాయి. సీఎం చంద్రబాబు సోమవారం ఉదయం 11 గంటలకు వచ్చి సాయంత్రం 4 గంటల వరకూ ఇక్కడే ఉండనున్నారు.

చంద్రబాబు రాకతో ముస్తాబు...

ఇంతకాలం నిర్లక్ష్యానికి గురైన పోలవరం ప్రాజెక్టు ప్రాంతం చంద్రబాబు రాక సందర్భంగా మూడు రోజులుగా ముస్తాబవుతోంది. పోలవరం ప్రాజెక్టుకు చంద్రబాబు శంకుస్థాపన చేసిన శిలాఫలక స్థూపం వైసీపీ నిర్లక్ష్యం వల్ల తుప్పలతో నిండిపోయింది. దానిని శుభ్రం చేసి అధికారులు అందంగా తయారు చేశారు. స్పిల్‌వే దగ్గర నుంచి ఎగువ, దిగువ కాఫర్ డ్యామ్‌లు, డయాఫ్రంవాల్ నిర్మించిన గోదావరి ప్రాంతం, పవర్ ప్రాజెక్టు నిర్మిస్తున్న ప్రాంతాల్లో వాహనాల రాకపోకలకు వీలుగా దారి ఏర్పాటు చేసి టెంట్లు వేశారు.

ఐదేళ్లూ వైసీపీ ఏం చేసింది...

వైసీపీ ప్రభుత్వంలో ఐదేళ్లు దిక్కూమొక్కూ లేకుండా ఈ ప్రాజెక్టు పడి ఉన్న సంగతి తెలిసిందే. ఇప్పటికే పూర్తయి నీటితో కళకళలాడవలసిన ప్రాజెక్టు పూర్తిగా నిర్లక్ష్యానికి గురైంది. అప్పట్లో చంద్రబాబు స్పిల్‌వే పనులు సుమారు పూర్తి చేసి గేటు కూడా పెట్టిన సంగతి తెలిసిందే. వైసీపీ ప్రభుత్వం వచ్చి ఆ పనిని మాత్రమే కొనసాగించి మిగతా వాటిని నిర్లక్ష్యం చేసింది. స్పిల్‌వే పూర్తయినా ప్రధాన కాలువలు పూర్తి కానందున కనీసం గ్రావిటీ ద్వారా కూడా స్పిల్‌వే నుంచి ప్రధాన కాలువలకు నీరు పంపే పరిస్థితి కూడా లేదు. ప్రధాన డ్యామ్ అయిన ఎర్త్‌కమ్ రాక్‌ఫిల్ డ్యామ్ (ఈసీఆర్ఎఫ్) పూర్తి చేసి కుడి ప్రధాన, ఎడమ ప్రధాన కాలువల పనులు పూర్తి చేసి వినియోగంలోకి తీసుకొస్తే ఈ ప్రాజెక్టుకు ఒక రూపు వచ్చేది. కానీ కేవలం బ్యారేజీలా తయారు చేశారు. వరద నీటిని కొంత ఆపి మళ్లీ సముద్రంలోకి వదలడానికి తప్ప ఎందుకూ కొరగాని ప్రాజెక్టుగా ఉండిపోయింది. 2019 ఎన్నికల ముందు టీడీపీ హయాం లో ప్రాజెక్టు పనులు చూడడానికి వేలాదిగా సందర్శకులు వచ్చేవారు. వందలాది యంత్రాలతో పనులు జరుగుతుం డేవి. ప్రజలు ఎంతో ఆనందపడేవారు. వైసీపీ ప్రభుత్వం కేవలం రెండు కాఫర్ డ్యామ్‌ల మధ్య ఇసుక ఫిల్లింగ్ ఓ మాదిరిగా చేస్తూ దానిని రెండు యంత్రాలతో వైబ్రో కాంపాక్షన్ చేసే పని మాత్రం కొంతవరకూ చేశారు. ఎగువ కాఫర్‌డ్యామ్ నిర్వహణ వదిలేయడం వల్ల ఎగువ కాఫర్ డ్యామ్ నుంచి లీకులు ఏర్పడ్డాయి. లీకవుతున్న నీటిని తోడి బిల్లులు చేసుకోవడానికే ప్రాధాన్యమిచ్చారు. ప్రధాన డ్యామ్ అయిన ఈసీఆర్ఎఫ్ డ్యామ్‌పూర్తయితేనే పోలవరం ప్రాజెక్టు రిజర్వాయరు నిర్మించినట్టు అవుతుంది. కానీ దీని నిర్మాణానికి గోదావరి నదిలో నిర్మించిన డయాఫ్రంవాల్ విషయంలో రాజకీయం చేశారు. 2022మేలో ఇక్కడ కావాలని గొయ్యిపెట్టి డయాఫ్రంవాల్ దెబ్బతిన్నట్టు రాజకీయం చేశారని కూడా విమర్శలు ఉన్నాయి. గోదావరికి అడ్డంగా ఎగువ కాఫర్ డ్యామ్‌ను ఉద్దేశపూర్వకంగా కొంత ఎత్తు పెంచడంతో ఫారెస్ట్‌లోని గ్రామాలు, పాపికొండలు ప్రాంతం బాగా మునిగిపోతుంది. పునవాసం కల్పించకుండా గత ప్రభుత్వం అనేక ముంపు గ్రామాల ప్రజలను ముప్పుతిప్పలు పెట్టింది. 2021కే పూర్తి కావలసిన ఈ ప్రాజెక్టు గత వైసీపీ ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల ఇప్పటికీ పూర్తి కాలేదు.

పర్యటన ఇలా...

ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సోమవారం ఉదయం 11 గంటలకు అమరావతి నుంచి హెలికాప్టర్‌లో బయలుదేరి 11.30 గంటలకు పోలవరం చేరుకుంటారు. 11.35 నుంచి 11.45 గంటల వరకు స్థానిక నాయకులు ఆయనకు స్వాగతం పలుకుతారు. 11.55కి హెలిపాడ్ వద్ద వ్యూ పాయింట్‌కు చేరుకుంటారు. గైడ్ బండ్, గ్యాప్-3, ఎగువ కాఫర్, గ్యాప్-1, గ్యాప్ -2, దిగువ కాఫర్ డ్యామ్, పవర్‌హౌస్ పనులను పరిశీలిస్తారు. 1.15 గంటలకు గెస్ట్‌హౌస్‌కు చేరుకుని మధ్యాహ్నం 2 గంటలకు లంచ్ చేస్తారు. అనంతరం 2.05 నుంచి 3.05 గంటల వరకు అధికారులతో ప్రాజెక్టుపనులపై సమీక్షిస్తారు. 3.10 గంటల నుంచి 3.40 గంటల వరకు విలేకరులతో మాట్లాడి 4 గంటలకు అమరావతి బయలుదేరతారు.

- సీఎం హోదాలో తొలి పర్యటన
- ఉదయం 11.30 గంటలకు రాక
- సాయంత్రం 4 గంటల వరకూ ఇక్కడే
- ప్రాజెక్టులో అణువణువూ పరిశీలన
- నాడు 72 శాతం పనులు పూర్తి
- నేటికీ అక్కడే పోలవరం ప్రాజెక్టు
- వైసీపీ పాలనలో తీవ్ర నిర్లక్ష్యం
- బ్యారేజీగా మార్చిన వైనం





అధికారుల పరుగో..పరుగు

సీఎం చంద్రబాబు సోమవారం పోలవరం సందర్శనకు రానుండడంతో ఆదివారం పోలవరంలో అధికారులు సమీక్షించారు. అనంతరం పోలవరం ప్రాజెక్టును ఆసాంతం ఇలా పరిశీలించారు.

రెండో ప్లాట్‌ఫాం సిద్ధం

ఆదివారం నుంచి గూడ్స్ - 19న సీఆర్ఎస్ రాక

రాజమహేంద్రవరం, జూన్ 16 (ఆంధ్రజ్యోతి): రాజమహేంద్రవరం రైల్వే స్టేషన్‌లో రెండో ట్రాక్(రోడ్ నెం 2) సిద్ధమైంది. ఆదివారం నుంచి రైళ్ల రాకపోకలకు అనుమతిచ్చారు. అయితే ముందస్తు జాగ్రత్తగా గూడ్స్‌ని మాత్రమే నడుపుతున్నారు. రెండుమూడు రోజుల్లో ప్రయాణికుల రైళ్లను నడిపే అవకాశం ఉంది. గత నెలలో గూడ్స్ రైలు పట్టాలు తప్పడంతో డీఆర్ఎం బృందం వచ్చి పరిశీలించి ఈ ట్రాక్‌పై రైళ్ల రాకపోకలు నిలిపివేశారు. అప్పటి వరకూ ఉన్న ఒకటి, రెండు ట్రాక్‌లను పూర్తిగా తొలగించి కొత్తవి వేయాలని నిర్ణయించారు. ఈ మేరకు రెండో ప్లాట్ ఫాం ట్రాక్ మరమ్మతు పనులు 18వ తేదీ నుంచి మొదలుపె పటిష్టం చేశారు. ప్లాట్‌ఫాంపై కొత్త టైల్స్ వేశారు. మొదటి ట్రాక్(రోడ్ నెం 1) మరమ్మతుల నిమిత్తం రైళ్ల రాకపోకలను నిలిపివేసే అవకాశం ఉంది. రెండో ట్రాక్ పూర్తిగా అందుబాటులోకి రాకుండా మొదటి ట్రాక్‌పై పనులు మొదలుపెడితే ఇబ్బందులు తప్పకపోవచ్చు. ఈ అంశాన్ని పరిగణనలోకి తీసుకొని నిర్ణయం తీసుకోనున్నారు. కమిషనర్ ఆఫ్ రైల్వే సెక్యూరిటీ(సీఆర్ఎస్) మాధవి 19న రాజమండ్రి రానున్నారు. నిడదవోలు తదితర చోట్ల జరుగుతున్న ప్రాజెక్టులను పరిశీలిస్తారని తెలుస్తోంది. దీంతో స్థానిక రైల్వే అధికారులు అప్రమత్తమయ్యారు. సీఆర్ఎస్ రాక సందర్భంగా అవసరమైన ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు.



రెండో ప్లాట్‌ఫాంపై సిద్ధమైన ట్రాక్

తూర్పు అంతా.. ఉచితమే!



మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకంపై మల్లగుల్లాలు

- త్వరలోనే ఆరంభానికి సన్నాహాలు
- ఉమ్మడి జిల్లాలో 1200 బస్సులు
- ఉచితానికి సరిపోవని అంచనా
- కొత్త బస్సులు కొనాల్సిందే
- ఇతర రాష్ట్రాల్లో పరిశీలన
- ఆర్టీసీ సంఘాల ఆనందం

సామర్లకోట, జూన్ 16: ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం.. సూపర్ సిక్స్‌లో కూటమి ప్రభుత్వ హామీ.. ఈ హామీ ఎప్పుడు అమలవు తుంది.. ఎలా అమలవుతుందోనని మహిళలు వేయి కళ్లతో ఎదురుచూస్తున్నారు. ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించనున్నారు.పథకం సాధ్యాసాధ్యాలపై అధికా రులు మల్లగుల్లాలు పడుతున్నారు.ఇతర రాష్ట్రాల్లో ఎలా అమలు చేస్తున్నారనే దానిపై దృష్టి సారిస్తు న్నారు. ఉమ్మడి జిల్లాలో ఎన్ని బస్సులు ఉన్నాయి.. కొత్తగా ఎన్ని బస్సులు అవసరం ఉంటుందనే దానిపై లెక్కలు కడుతున్నారు. త్వరలోనే ఈ పథకం అందుబాటులోకి వచ్చే అవకాశం ఉంది.

ఉమ్మడి జిల్లాలో 1200 బస్సులు...

ప్రస్తుతం ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో 1200 ఆర్టీసీ బస్సులు మాత్రమే ఉన్నాయి. ఇక ప్రైవేట్ అద్దె బస్సులు 150 వరకూ ఉన్నాయి. అదే రాష్ట్రస్థాయిలో 11 వేలకు మించి బస్సులు లేవు. మహిళలకు ఉచితంగా బస్సు ప్రయాణం వల్ల అవసరాల రీత్యా కొత్త బస్సులు కొనుగోలు చేయాల్సిందే. ప్రస్తుతం అందుబాటులో ఉన్న బస్సులు ప్రజల ప్రయాణవసరాలకు ఎంత మాత్రం సరిపోవడం లేదు. చాలావరకు కాలం తీరిన బస్సులతో కాలక్షేపం చేయాల్సి వస్తోంది. గత ఐదేళ్లలో కొత్త బస్సుల ఊసు లేకపోవడంతో కాలం తీరిన డొక్కు బస్సులనే ప్రయాణికులు ఆశ్రయించాల్సి వస్తోంది. ప్రస్తుతం మహిళలకు ఉచిత బస్సు పథకం ప్రారంభిస్తే బస్సులు ఎక్కే వారి సంఖ్య అనూహ్యంగా పెరుగుతుంది. మహిళల ఆదరణ కారణంగా ఉన్న బస్సులు సరిపోయే పరిస్థితి ఉండదు. దీంతో కచ్చితంగా కొత్త బస్సులు కొనుగోలు చేయాల్సి వస్తుంది. ఈ పథకాన్ని ప్రారంభించాలంటే కొత్త బస్సుల కొనుగోలు అనివార్యంగా కనిపిస్తోంది. కొనుగోలు చేయకపోతే బస్సులు సరిపోయే పరిస్థితి లేదు. సంస్థకు దశల వారీగా 30 వేల బస్సుల అవసరం ఉందని అప్పుడే ఆ పథకాన్ని అమలు చేయడం సాధ్యమవుతుందని ఆర్టీసీ ఉద్యోగ సంఘాల రాష్ట్ర నాయకుడు అరిగెల నరసింహారావు అభిప్రాయపడ్డారు. మహిళలకు ఉచిత బస్సు పథకం కోసం కొత్తగా బస్సులు కొనుగోలు చేయడంతో బాటు అదనపు సిబ్బందిని రిక్రూట్‌మెంట్ చేయాల్సి ఉంటుందని, మరింత మందికి ఉద్యోగాలు కూడా వస్తాయని ఉద్యోగ సంఘం నేతలు చెబుతున్నారు.

ప్రైవేటీకరణకు అడ్డుకట్ట..

ఉద్యోగ సంఘాలను భయపెడుతున్న విద్యుత్ బస్సుల స్థానంలో డీజిల్ బస్సులు వస్తాయన్నది ఆర్టీసీ ఉద్యోగ సంఘాల నేతల ఆలోచనగా ఉంది. కేంద్ర ప్రభుత్వం విద్యుత్ బస్సుల విషయమై ఒక పాలసీ తీసుకొచ్చింది. విద్యుత్ బస్సులను అద్దె ప్రాతిపదికన మాత్రమే తీసుకుంటే సంస్థ పూర్తిగా ప్రైవేటీకరణ బాట పట్టే అవకాశం ఉంటుందన్నది ఉద్యోగసంఘాల మాట. మహిళలకు ఉచిత బస్సు వంటి పథకం అమలు చేస్తే విద్యుత్ బస్సుల వంటి భారమైన ప్రాజెక్టుల జోలికి ప్రభుత్వం వెళ్లదన్నది ఉద్యోగ సంఘాల అంతరంగా తెలుస్తుంది. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో ఆర్టీసీ ఉద్యోగుల నుంచి కూడా ఈ పథకం పట్ల సానుకూల స్పందన వ్యక్తమవుతోంది. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకం ఆర్టీసీ విస్తరణకు తోడ్పడు తుందని ఆర్టీసీ ఉద్యోగ సంఘాలు భావిస్తున్నాయి. ప్రధానంగా ఆర్టీసీ సంరక్షణకు లోతైన అధ్యయనం చేసే స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ (ఎస్‌డబ్ల్యుఎఫ్) మహిళల ఉచిత ప్రయాణ పథకాన్ని గట్టిగా బలపరుస్తుంది. ఆర్టీసీ విస్తరణకు నోచుకోక దాని మనుగడే ప్రశ్నార్థకంగా ఉన్న తరుణంలో ఈ పథకం ద్వారా విస్తరణకు అవకాశాలు ఏర్పడతాయన్నది ఉద్యోగ సంఘాల అభిప్రాయం.

ఎక్కడెక్కడ అమలెలా...

ఇతర రాష్ట్రాల్లో మహిళల ఉచిత రవాణా పథకాన్ని అమలుచేస్తున్న ప్రభుత్వాలు ఖర్చును ఆర్టీసీకి రీయింబర్స్‌మెంట్ చేస్తున్నాయి. మన దగ్గర కూడా రాయితీకి అయ్యే వ్యయాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీకి చెల్లించాలని ఉద్యోగ సంఘ నేతలు కోరుతున్నారు. దేశవ్యాప్తంగా చూస్తే ఢిల్లీ, పంజాబ్, చెన్నై, బెంగళూరు, హైదరాబాద్ నగరాలతో పాటు ఆయా రాష్ట్రాల్లో ఉచిత బస్ ప్రయాణ సౌకర్యం అమలవుతోంది. తమిళనాడు, కర్నాటక రాష్ట్ర ప్రభుత్వాల నుంచి ఏటా ఆర్టీసీకి రూ.4 వేల కోట్ల చొప్పున ప్రభుత్వం నుంచి సాయం అందుతోందని ఎస్‌డబ్ల్యుఎఫ్ రాష్ట్ర కమిటీ చెబుతోంది. ఉచిత బస్సు ప్రయాణం వల్ల తమపై ఒత్తిడి పెరిగే అవకాశం ఉంటుందని ఉద్యోగులు చెప్తున్నారు.

పేదలకు.. పట్టెడన్నం!



- అన్న క్యాంటీన్లకు పునరుజ్జీవం
- పట్టెడన్నంపై గత పాలకుల పగ
- రాజకీయ కక్షతో రగిలిన జగన్
- వైసీపీ పాలనలో మూసివేత
- చంద్రన్న రాకతో తెరిచే ఏర్పాట్లు
- సెప్టెంబరు 21 నాటికి ప్రారంభం
- రూ.5లకే భోజనం

(రాజమహేంద్రవరం-ఆంధ్రజ్యోతి)

అన్న క్యాంటీన్లు..తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో చంద్రబాబు ఆలోచనతో రోజూ వందల మంది పేదల ఆకలితీర్చిన అక్షయపాత్రలు. క్యాంటీన్‌లోకి వెళ్లి రూ.5 ఇస్తే శుచిగా.. శుభ్రంగా.. గౌరవంగా వేడివేడిగా భోజనం అందేది.అయితే వైసీపీ రాజకీయ కక్ష పేదలకు పెట్టే పట్టెడన్నాన్ని వదల్లేదు.జగన్ ప్రభుత్వంలో అన్న క్యాంటీన్లను నిర్దాక్షిణ్యంగా మూసేశారు. ఆ భవనాలు ధ్వంస మయ్యే స్థితికి చేర్చారు.అయితే చంద్రబాబు సీఎంగా రాష్ట్ర పగ్గాలు చేపట్టిన తర్వాత తొలిగా పెట్టిన ఐదు సంతకాల్లో అన్న క్యాంటీన్లు పునఃప్రారంభం కూడా ఒకటి.క్యాంటీన్లను పునఃప్రారంభించడా నికి 100 రోజుల ప్రణాళికతో అధికా రులు వేగంగా చర్యలు చేపడుతున్నారు. చంద్ర బాబు ఆదేశాలతో పనులు ఆరంభించారు. ఇప్పటికే ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్న క్యాంటీన్లపై దృష్టిపెట్టారు.

నాడు తమిళనాడులో చూసి..

2013లో తమిళనాడు ముఖ్యమంత్రి జయలలిత ఆ రాష్ట్రంలో అమ్మ క్యాంటీన్లను ప్రారంభించింది. నామమాత్రపు ధరకు పేదల కడుపు నిండేది. పేదలు, మధ్యతరగతి ప్రజల ఆదరణ బాగా ఉండడంతో 2014లో చంద్రబాబు ఏపీ సీఎం అయిన తర్వాత మంత్రులను పంపించి ఆ పథకాన్ని అధ్యయనం చేయించారు. మన రాష్ట్రంలో కూడా అలాంటి సదుపాయాన్ని కల్పిం చాలని సంకల్పించారు. అన్న క్యాంటీన్ల పేరుతో పేదలకు నామమాత్రపు ధరకు ఆహారం అందించాలని ఆలోచన చేసిన తర్వాత ఒక్కో భవనానికి రూ.25లక్షలు వెచ్చించి అధునాతనంగా నిర్మించారు. వివిధ పనులపై పట్టణాలకు వచ్చే వాళ్లకు సదుపాయంగా ఉండే విధంగా పేదలు ఎక్కువగా సంచరించే ప్రదేశాల్లో అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేశారు. ఉదాహరణకు రాజమహేంద్రవరంలో పేదలు నివసించే క్వారీ సెంటర్, ప్రజలు రోజూ వివిధ పనులపై వచ్చే మునిసిపాలిటీ బయట, ప్రభుత్వాస్పత్రి ప్రాంగణంలో వీటిని ఏర్పాటు చేశారు. ఈ క్యాంటీన్లు మునిసిపల్ కమిషనర్ స్థాయి అధికారి ప్రత్యక్ష పర్యవేక్షణలో పని చేసేవి. కేవలం రూ.5కే హాట్ ప్యాక్‌లలో ఉండే వేడివేడి ఆహార పదార్థాలను వడ్డించేవారు. దీంతో ఆస్పత్రికి రోగుల కూడా వచ్చే సహాయకులతో పాటు ఆటో,రిక్షా తదితర కార్మికుల ఆకలి తీరేది.ఉన్నత వర్గాల వాళ్లు కూడా ఈ అన్న క్యాంటీన్లలో తినడానికి ఏ మాత్రమూ సందే హించేవారు కాదు.వీటిలో వాతావరణం అలా ఉండేది.

ఇదీ మెనూ..

రూ.15లకే ఉదయం టిఫిన్, మధ్యాహ్నం, రాత్రి భోజనం అందుబాటులో ఉండేది. ప్రతి రోజూ ఇడ్లీ, చట్నీ/పొడి, ఉప్మా, పొంగల్, పూరి, కుర్మా ఇలా ఏదోక రెండు మూడు రకాల టిఫిన్స్ అందుబాటులో ఉండేవి.మధ్యాహ్నం, రాత్రి అన్నం, పప్పు, సాంబారు, పెరుగు, పచ్చడి అందించేవారు. వారంలో ఒకరోజు స్పెషల్ రైస్ పేరుతో బిర్యానీ వంటివి వడ్డిచేవాళ్లు. ఉదయం 7.30గంటల మొద లుకొని రాత్రి 9 గంటల వరకూ అన్న క్యాంటీన్ తెరిచి ఉండేది. రోజుకు జిల్లాలోని అన్న క్యాంటీన్లు సుమారు 1500 మంది ఆకలి తీర్చేవి. ఉదయం టిఫిన్, మధ్యాహ్నం,సాయంత్రం భోజనానికి కలిపి రూ.15 తీసుకొనేవాళ్లు. కానీ, వాస్తవ ఖరీదు రూ.73. ప్రభుత్వం రూ.58 భరించేది. ఉదయం టిఫిన్ రూ.18కి ప్రభుత్వం రూ.13,మధ్యాహ్న భో జనానికి రూ.27.50కి రూ.22.50, రాత్రి భోజనానికి రూ.27.50కి రూ.22.50 ప్రభుత్వం చెల్లించేది.

వంద రోజుల ప్రణాళిక...

కూటమి ప్రభుత్వం రావడంతో అన్న క్యాంటీన్లను ఎట్టి పరిస్థితుల్లోనూ 100 రోజుల్లోపు పునరుద్ధరించాలని చంద్రబాబు ఆదేశించారు. ఈ మేరకు కార్యాచరణను అధికారులు సిద్ధం చేశారు. దీని ప్రకారం ఈ నెల 15వ తేదీకి తమ పరిధిలోని క్యాంటీన్లను పరిశీలించి తాజా పరిస్థితి, ఫర్నిచర్ తదితర అవసరాలపై కమిషనర్లు ప్రభుత్వానికి ప్రాథమిక నివేదిక అందించారు. 19వ తేదీలోపుగా పునరుద్ధరణకు సంబంధించి అంచనాలు సిద్ధం చేస్తారు. జూలై నెలాఖరుకు క్యాంటీన్లకు ఉదయం, మధ్యాహ్నం, రాత్రి ఆహారం సరఫరా చేసే ఏజెన్సీని ఖరారు చేస్తారు. ఆగస్టు 10వ తేదీనాటికి ఆయా ఏజెన్సీలకు ప్రభుత్వం అనుమతులిస్తుంది. 15వ తేదీకి కొత్త క్యాంటీన్ల నిర్మాణానికి కాంట్రాక్టర్లతో అగ్రిమెంట్లు చేస్తారు. సెప్టెంబరు 21కి అన్ని మునిసిపాలిటీలు, కార్పొరేషన్లలో అన్న క్యాంటీన్లు ప్రారంభిస్తారు. ప్రస్తుతం ఉన్న వాటితోపాటు మరిన్ని అన్న క్యాంటీన్లను అందు బాటులోకి తేనున్నారు.

నిడదవోలు అభివృద్ధికి కృషి : మంత్రి దుర్గేష్



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి దుర్గేష్

ఉండ్రాజవరం/నిడదవోలు, జూన్ 16: నియోజవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని రాష్ట్ర పర్యాటక శాఖామంత్రి కందుల దుర్గేష్ అన్నారు. ఆదివారం నిడదవోలులో వివిధ సంఘాలు, అసోసియేషన్ ఆత్మీయ సమావేశానికి ఆయన విచ్చేసి మాట్లాడారు. నియోజకవర్గంలో వివిధ అభివృద్ధి పనులకు ప్రాధాన్యమిస్తామని, పర్యాటరంగం అభివృద్ధిపై ప్రత్యేక దృష్టిసారిస్తామన్నారు. రాష్ట్రంలో ఉన్న పర్యాటక ప్రాంతాలను కేరళ తరహాలో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామని చెప్పారు. సీఎం చంద్రబాబు పోలవరం అభివృద్ధికి ప్రాధాన్యమిస్తున్నారని మంత్రి దుర్గేష్ వివరించారు. కార్యక్రమంలో కె.రవికుమార్, ఎం.అక్రమ్, జువ్వల రాంబాబు, ఇతర అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

కోటసత్తెమ్మను దర్శించుకున్న ఎస్పీ దంపతులు



కోటసత్తెమ్మకు పూజలు చేస్తున్న ఎస్పీ జగదీశ్ దంపతులు

ఉండ్రాజవరం/నిడదవోలు, జూన్ 16: నిడదవోలు మండలం తిమ్మరాజుపాలెంలో కోటసత్తెమ్మను జిల్లా ఎస్పీ పి.జగదీష్ దంపతులు ఆదివారం దర్శించుకున్నారు. వారికి ఆలయ కమిటీ స్వాగతం పలికింది. అనంతరం ఎస్పీ దంపతులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు వేదమంత్రాలతో ఆశీర్వదించారు. కార్యక్రమంలో ఆలయ ఛైర్మన్ దేవులపల్లి రవిశంకర్, ఈవో వి.హరి సూర్యప్రకాష్, అర్చకులు ఎస్‌వీకె శర్మ, సీఐ వి.జానకిరామయ్య, ఎస్ఐలు పి.అప్పారావు, రమేష్, నాగరాజు, మూర్తి, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

షాపుల అద్దెలపై న్యాయ విచారణ చేపట్టాలి

కొవ్వూరు, జూన్ 16: కొవ్వూరు మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్ అద్దెలపై న్యాయ విచారణ చేపట్టి, అవినీతి అధికారులపై చర్యలు తీసుకోవాలని లిబరేషన్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు బొంతా శ్యాం రవిప్రకాష్ డిమాండ్ చేశారు. షాపుల అద్దెలు పట్టణంలో ఎక్కడా లేని విధంగా అతి తక్కువకు ఇవ్వడం వెనుక కుట్రలు దాగి ఉన్నాయన్నారు. రోడ్డు మార్జిన్‌లలో వ్యాపారం చేసుకునే చిరు వ్యాపారులు సైతం నెలకు రూ.3 వేల వరకు ఆశీలు చెల్లిస్తున్నారన్నారు. అన్ని వసతులు కల్పించి రూ.775, 1197, 2880లకు లీజు కివ్వడం దారుణమన్నారు. మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్‌లో ఒక షాపు అద్దె రూ.11వేలకు పైగా ఉన్నప్పటికీ చుట్టుపక్కల అద్దె రూ.3500 మాత్రమే ఉందని అధికారులను, పాలకవర్గాన్ని తప్పుదోవ పట్టించిన అధికారులపై చర్యలు తీసుకోవాలన్నారు. వెంటనే లీజులు రద్దుచేసి టెండర్లు పిలిచి వేలం నిర్వహించాలని డిమాండ్ చేశారు.

మొక్కు చెల్లించిన టీడీపీ నాయకుడు



పొర్లు దండాలతో దుర్గమ్మ గుడికి వెళ్తున్న పెద్దరామన్న

నల్లజర్ల, జూన్ 16: రాష్ట్రంలో కూటమీ అధికారంలోకి వస్తే కిలో మీటరు వరకు పోర్లి దండంతో కనకదుర్గ ఆలయానికి వస్తానని చీపురుగూడెం గ్రామానికి చెందిన టీడీపీ సీనియర్ నాయకుడు వంట్ల పెద్దరామన్న మొక్కుకున్నారు. కూటమి అధికారంలోకి రావడంతో ఆదివారం స్థానిక రామాలయం నుంచి కిలో మీటరు దూరన ఉన్న కనకదుర్గ ఆలయానికి పోర్లిదండం పెడుతూ వెళ్లి మొక్కును చెల్లించాడు. అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో చెల్లు పెద్దరామన్న, ఎంపీటీసీ రావూరి వెంకటరమణ, కూసంపూడి వెంకటేశ్వరరావు(బుజ్జి), చెల్లు దానరావు, బీజేపీ మండలాధ్యక్షుడు చెల్లు సత్యనారాయణ, కంపన దుర్గారావు, జనసేన అధ్యక్షులు వరుణ్,కొత్తపల్లి హరిబాబు, పలపరాజు పాల్గొన్నారు.

చాగల్లులో అన్నసమారాధన

చాగల్లు, జూన్ 16: చాగల్లులోని భక్తాంజనేయస్వామి జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఉత్సవాలు ముగింపు సందర్భంగా ఆదివారం స్వామి వారి విగ్రహ ప్రాంగణంలో భారీ అన్నసమారాధన నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఉత్సవ కమిటీ సభ్యులు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

30 టన్నుల రేషన్ బియ్యం పట్టివేత



రేషన్‌బియ్యం లారీని స్వాధీనం చేసుకున్న విజిలెన్స్ అధికారులు

నల్లజర్ల, జూన్ 16: అక్రమంగా రేషన్ బియ్యం తరలిస్తున్న లారీ విజిలెన్స్ అధికారులు పట్టుకుని సీజ్‌చేశారు. విజిలెన్స్ ఎస్ఐ జగన్నాథరెడ్డి వివరాల ప్రకారం.. నల్లజర్ల మండలం జగన్నాథపురం రహదారిలో రేషన్ బియ్యం లారీ ఉన్నట్టు సమాచారం రావడంతో ఆదివారం ఉదయం తన సిబ్బందితో వెళ్లి దాడి చేశారు. ఛత్తీస్‌గఢ్‌కు చెందిన లారీలో 30టన్నులు రేషన్ బియ్యం ఉన్నట్టు గుర్తించారు. బియ్యం జగన్నాథపురం నుంచి ఛత్తీస్‌గఢ్‌కు రాష్ట్రం రాయపూర్‌కు వెళుతున్నట్టు నిర్ధారించుకుని డ్రైవర్ కార్తీక గడభ, లారీ యాజమానికి లక్ష్మణ్ శ్రీవాస్‌లపై కేసు నమోదు చేసినట్టు చెప్పారు. రేషన్ బియ్యం గోపాలపురం ఎంఎల్ఎస్ పాయింట్‌లో చేర్చి లారీని నల్లజర్ల పోలీస్‌స్టేషన్‌కు అప్పగించారు. పట్టుబడిన బియ్యం విలువ సుమారు రూ.13 లక్షలు ఉంటుందని అన్నారు. దాడిలో విజిలెన్స్ కానిస్టేబుల్స్ జీవానంద, వీరాబాబు, సివిల్‌సప్లై డీటీ సత్యనారాయణ రాజు, వీఆర్వో మూర్తి, నల్లజర్ల పోలీసులు పాల్గొన్నారు.

ఈదురుగాలులతో భారీ వర్షం



కొవ్వూరులో కురుస్తున్న వర్షం

కొవ్వూరు/దేవరపల్లి, జూన్ 16: కొవ్వూరు, దేవరపల్లిలో ఆదివారం సాయంత్రం భారీ వర్షం కురిసింది. ఉదయం నుంచి భానుడి ప్రతాపంతో ప్రజలు అల్లాడారు. మధ్యాహ్నం 4గంటల సమయంలో ఒక్కసారిగా ఆకాశం మేఘావృతమై ఈదురుగాలులతో కూడిన వర్షం కురిసింది. వాతావరణం చల్లబడింది. కొంతకాలంగా ఎండలు, ఉక్కపోతతో అల్లాడిన ప్రజలు వర్షం కురవడంతో ఉపశమనం పొందారు. గాలివాన వల్ల దేవరపల్లి మండలం రామన్నపాలెం సహా పలు గ్రామాల్లో విద్యుత్ స్తంభాలు, ఫ్లెక్సీ హోర్డింగులు నేలకొరిగాయి. దీంతో గ్రామాలన్నీ విద్యుత్ అంధకారంలో ఉన్నాయి. ఈ వర్షం కొబ్బరి, పామాయిల్, కోకో, వరి నారుమడులకు ఉపయోగపడుతుందని రైతులు అంటున్నారు.

24లోగా ఓటరు జాబితాపై అభ్యంతరాలుంటే తెలపండి

రాజమహేంద్రవరం సిటీ, జూన్ 16: ఆర్యాపురం కోఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ పాలకవర్గ ఎన్నికలు వచ్చే నెల 20వ తేదీన నిర్వహిస్తున్నందున ప్రాథమిక ఓటరు జాబితాలో అభ్యంతరాలుంటే ఈ నెల 24లోగా తెలియజేయాలని బ్యాంక్ సెక్రటరీ, ముఖ్యకార్యదర్శి కెస్వరాజ్యలక్ష్మి తెలిపారు. ఈ నెల 17నుంచి బ్యాంకు బ్రాంచ్‌లలో ప్రాథమిక ఓటర్ల జాబితా అందుబాటులో ఉంచుతున్నట్టు తెలిపారు. గడువు తేదీలోగా అభ్యంతరాలు రాకపోతే తుది జాబితా ఎన్నికల అధికారికి సమర్పిస్తామని, ఎన్నికల నోటిఫికేషన్ జూలై 4న ప్రకటిస్తారని చెప్పారు.

సాగునీటి ప్రాజెక్టుల అభివృద్ధికి కృషి

- ప్రాజెక్టులను నిర్లక్ష్యం చేసిన వైసీపీ ప్రభుత్వం
- ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు
- కుమారదేవం ఎత్తిపోతల పథకం ప్రారంభం

కొవ్వూరు, జూన్ 16: నియోజకవర్గంలో సాగునీటి ప్రాజెక్టుల అభివృద్ధికి కృషి చేస్తానని ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. మండలంలోని కుమారదేవం ఎత్తిపోతల పథకాన్ని ఆయన ద్విసభ్య కమిటీ సభ్యులు జొన్నలగడ్డ సుబ్బరాయచౌదరి, కంఠమణి రామకృష్ణారావులతో కలిసి ఆదివారం ప్రారంభించి, నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ముప్పిడి మాట్లాడుతూ రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుందని, రాష్ట్రం బాగుంటునే ప్రజలు బాగుంటారని నమ్మిన వ్యక్తి సీఎం చంద్రబాబు అని అన్నారు. పోలవరం ప్రాజెక్టుకు అంజయ్య సమయం నుంచి కొబ్బరికాయలు కొడుతూనే ఉన్నారు. తప్ప దాని ప్రారంభించి ముందుకు తీసుకెళ్లినవారు ఎవ్వరూ లేరన్నారు. గత టీడీపీ ప్రభుత్వంలో 72శాతం పూర్తిచేసిన పోలవరం ప్రాజెక్టు.. 30శాతం పూర్తిచేసి వారి పేర్లు వేసుకునే అవకాశం ఉన్నప్పటికీ పూర్తిగా నిర్లక్ష్యం చేశారన్నారు. సోమవారాన్ని పోలవరంగా పెట్టుకుని పనిచేస్తానని చెప్పిన సీఎం చంద్రబాబు ప్రమాణ స్వీకారం చేసిన తరువాత మొట్టమొదటగా సోమవారం పోలవరం వస్తున్నారన్నారు. నియోజకవర్గంలో వైసీపీ ప్రభుత్వంలో మంత్రి పదవులు అనుభవించినా రైతుల సమస్యలను గాలికి వదిలివేశారన్నారు. కుమారదేవం ఎత్తిపోతల పథకంలో మోటార్లు మొత్తం మరమ్మతులకు గురై రైతులు ఇబ్బందులు పాలయ్యారన్నారు. కుమారదేవం పంపింగ్ స్కీమ్ కింద కొవ్వూరు, ఆరికిరేవలు దొమ్మేరు, కుమారదేవం గ్రామాల్లో 4650ఎకరాల ఆయకట్టు ఉన్నప్పటికీ 1600 ఎకరాలకు మాత్రమే నీరందుతోందని, ఒక్క పంపు వేయాలంటే రూ.25 లక్షల వరకు ఖర్చవుతుందన్నారు. రైతు లు చెల్లించవలసిన నీటి తీరువా బకాయిలు చెల్లించి పంపింగ్ స్కీమ్ అభివృద్ధికి పాటుపడాలన్నారు. జిల్లా కలెక్టరును కలిసి పంపుల మరమ్మతులకు నిదులు మంజూరు చేయాలని కోరతానన్నారు. నియోజకవర్గంలోని 5 సాగునీటి పథకాలకు ఎస్టిమేట్లు తయారుచేసి అందించాలని, సోమవారం లేదా అసెంబ్లీ సమావేశాల్లో గాని చంద్రబాబుకు అందజేస్తానన్నారు. ఏపీఎస్ఐడీసీ ఈఈ భాస్కరరెడ్డి మాట్లాడుతూ కుమారదేవం ఎత్తిపోతల పథకం 1977లో మొట్టమొదటిగా నిర్మాణం చేపట్టారని, 50 ఏళ్లు పైబడడంతో మోటార్లు మరమ్మతులకు గురయ్యాయని, గత ప్రభుత్వంలో రూ.2 కోట్లతో ఎస్టిమేట్లు తయారుచేసి అందించినా నిధులు మంజూరు కాకపోవండతో పనులు చేపట్టలేకపోయామన్నారు. ప్రాజెక్టు ఆయకట్టు రైతులు నీటితీరువా బకాయిలు చెల్లించి పంపింగ్ స్కీమ్ నిర్వహణకు సహకరించాలన్నారు. కార్యక్రమంలో వట్టికూటి వెంకటేశ్వరరావు, మద్దిపట్ల శివరామకృష్ణ, సూరపనేని చిన్ని,సూర్యదేవర రంజిత్, ఎంపీపీ కాకర్ల నారాయుడు, నామాన పరమేశ్వరరావు, గొరిజాల సురేష్, పిక్కి నాగేంద్ర, కనిగంటి సాంబయ్య, పాలడుగుల లక్ష్మణరావు, మేకల శ్రీనివాసు, సుంకర సత్తిబాబు, నాయుడు వీర్రాజు, మంకెన వీర్రాజు, చావా శ్రీనివాసరావు పాల్గొన్నారు.



పంపింగ్ స్కీమ్‌కు మరమ్మతులు చేపట్టాలని వినతిపత్రం అందజేస్తున్న రైతులు



కుమారదేవం ప్రాజెక్టును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ముప్పిడి, ద్విసభ్య కమిటీ

రోడ్డుపై కోట్లు పోశారు!

కోట్లాది రూపాయలు నేలపాలు

- సాగని చినకొండేపూడి-నాగంపల్లి రోడ్డు పనులు
- రహదారిని వెడల్పు చేసి వదిలేసిన వైనం
- శిథిలావస్థకు రోడ్డు.. ప్రమాదకరంగా కల్వర్టులు



వెడల్పు చేసిన చినకొండేపూడి - నాగంపల్లి రోడ్డు

సీతానగరం, జూన్ 16: మండలంలో పలు అభివృద్ధి పనులు ముందుకు సాగడం లేదు. ఆరంభ శూరత్వం లాగా పనులు ప్రారంభించి కోట్లాది రూపాయలు ఖర్చుచేసి తదుపరి నిధులు మంజూరు కాక పనులు నిలిపివేసిన దాఖలాలు ఎన్నో. ఇందులో చినకొండేపూడి-నాగంపల్లి రోడ్డు. 8కి.మీ పొడవు వున్న ఈ రోడ్డుకు వైసీపీ ప్రభుత్వం రూ.16 కోట్ల అంచనా వ్యయంతో పనులు ప్రారంభించింది. ఈ రోడ్డు పనుల కోసం రోడ్డు పక్కన దారి వెంబడి ఉన్న చెట్లను నరికివేసారు. నరికిన చెట్టుకు సంబంధించి పుల్ల ఏం చేసారో కూడా తెలియడం లేదు. వేలం వేశారా? లేదా? అనే విషయాలు తెలియజేయవలసి ఉంది. కాగా రోడ్డు వెడల్పుచేసి వదిలేశారు. కానీ బీటీ రోడ్డు వేయకుండా వదిలేసారు. ఇదే రోడ్డులో శిథిలావస్థకు చేరుకుని ప్రమాదకరంగా మారిన కల్వర్టును నిర్మించకుండా వదిలేశారు. ఇప్పటికి సుమారు రూ.2 కోట్లు ఖర్చు చేసినట్టు తెలుస్తోంది. రోడ్డు కూడా పాడవడంతో ప్రయాణికులు ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ రోడ్డు పనులు ప్రారంభించి సుమారు రెండు సంవత్సరాలు కావస్తోంది. సుమారు రెండు కోట్లు ఖర్చు చేసినప్పటికీ పాలకులు పట్టించుకోకపోవడంతో పనులు నిలిచిపోయాయి. ప్రజాధనం వృధాగా పోయింది. వర్షాకాలం వస్తే ఈ రోడ్డులో ప్రయాణం నరకమే. భారీ వర్షాలు వస్తే కల్వర్టు వద్ద నీరు రోడ్డు పైనుంచి వెళుతోంది. దీంతో నాగంపల్లి, చీపురుపల్లి, అచ్చియ్యపాలెం గ్రామాలతో మండల కేంద్రానికి రాకపోకలు నిలిచిపోతాయి. వ్యవసాయ ప్రాంతం కావడంతో పొలాలకు విత్తనాలు, ఎరువులు తీసుకెళ్లే రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ప్రస్తుత ప్రభుత్వం స్పందించి ఈ రోడ్డు పనులు పూర్తి చేయాలని ప్రజలు కోరుతునారు. ఈ విషయమై ఆర్అండ్‌బీ జేఈ వెంకన్నబాబును వివరణ కోరగా చినకొండేపూడి-నాగంపల్లి రోడ్డుకు రూ.16 కోట్లు మంజూరైందని, ఇంతవరకు ఎంత ఖర్చుచేసారో తెలియదన్నారు. ఇంతకు ముందు ఉన్న జేఈ ఈ పనులు చూసేవారని అన్నారు. కాగా తదుపరి గ్రాంటు మంజూరు కాకపోవడంతో పనులు నిలిచిపోయినట్టు ఆయన తెలిపారు.



పనులు పూర్తి కాకుండానే శిథిలావస్థకు చేరిన రహదారి

ఆధారాలున్నా అదుపులోకి తీసుకోలేదు!

- యువకుడి బలవన్మరణం కేసు పురోగతిపై విమర్శలు
- న్యాయ సలహా తీసుకుంటున్న పోలీసులు

రాజమహేంద్రవరం, జూన్ 16(ఆంధ్రజ్యోతి): రైల్వే క్వార్టర్స్‌కి చెందిన గండూరి శ్రీకాంత్(30) బలవన్మరణం కేసులో 48గంటలు దాటినా నిందితులను పోలీసులు అదుపులోకి తీసుకోలేదు. షెల్టాన్ హోటల్ సమీపంలోని ఓపెన్ ట్రోలు బంకులో పని చేస్తూ శనివారం ఉదయం ఉరి వేసుకున్న విషయం విదితమే. అయితే, మృతుడి వద్ద లభించిన సూసైడ్ నోట్ అతడే రాసిందా? లేక ఎవరైనా రాసి అతడి చేతిలో ఉంచారా? అనే అంశాలను నిర్ధారణ చేసుకో వడానికి సూసైడ్ నోట్‌ని ఫోరెన్సిక్ ల్యాబ్‌కి పంపించారు. అలాగే పోలీసులు న్యాయ సలహా కూడా తీసుకుంటున్నారు. అయితే.. సూసైడ్ నోట్‌లో తన చావుకు ఫలానా వ్యక్తి కారణమని స్పష్టంగా రాసి ఉంది. యజమాని వద్ద పెట్టుబడి పెట్టిన సొమ్ము ఇవ్వకుండా ఇబ్బంది పెట్టడంతోనే తన బిడ్డ మన స్తాపానికి గురై ప్రాణాలు తీసుకున్నాడని శ్రీకాంత్ తల్లి కూడా స్టేట్‌మెంట్‌లో పేర్కొన్నారు. మీడియాకు కూడా అదే విషయాన్ని చెప్పారు. స్నేహితుల నోటా అదే మాట వినిపించింది. కానీ సూసైడ్ నోట్‌లో పేర్కొన్న వ్యక్తి పలుకుబడి, ధనవంతుడు కావడంతో అరెస్టు చేయడానికి తాత్సారం జరుగుతోందనే ఆరోపణలు వినవస్తున్నాయి. శ్రీకాంత్ చనిపోయి రెండు రోజులు దాటిపోయినా నిందితులను పోలీసులు అదుపులోకి తీసుకోలేకపోవడంపై విమర్శలున్నాయి. పరిస్థితులు గమనిస్తే నిందితుడు అరెస్టు కాకుండా ముందస్తు బెయిల్ తీసుకొనే సమయాన్ని ఉద్దేశపూర్వకంగా ఇస్తున్నారనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. సామాన్యులైతే అరెస్టు చేయడానికి ఇంత సమయం తీసుకుంటారా? అని పలువురు ప్రశ్నిస్తున్నారు.

జిల్లాను పర్యాటకంగా అభివృద్ధి చేయండి

రాజమహేంద్రవరం రూరల్, జూన్ 16: జిల్లాను అందులోను ముఖ్యమంగా రాజమహేంద్రవరాన్ని పర్యాటకంగా అభివృద్ధి చేయాలని అడ్వకేట్స్ వెల్ఫేర్ సొసైటీ రాష్ట్ర అధ్యక్షుడు గొట్టిముక్కల అనంతరావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దర్నాలకోట వెంకటేశ్వరావు పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్‌ను కోరారు. మంత్రిగా బాధ్యతలు స్వీకరించి రాజమహేంద్రవరం వచ్చిన దుర్గేష్‌ను వారు ఆదివారం మర్యాదపూర్వకంగా కలిసి సత్కరించారు. నగరం చరిత్ర తెలిసిన ఈ ప్రాంత వాసిగా రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో అభివృద్ధి చేయాలని కోరారు. కార్యక్రమంలో జనసేన నాయకులు పెద్దిగాడి శివాజీ, దాసరి శశి మహంత్ పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం

కడియం, జూన్ 16: కడియపులంక ఉన్నత పాఠశాలలో 1989-90 సంవత్సరంలో పదో తరగతి చదివిన విద్యార్థులు సమ్మేళనం ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా ఒకరినొకరు యోగక్షేమాలు తెలుసుకున్నారు. ఆనాటి అల్లరి చేష్టలను, మధురానుభూతులను గుర్తు చేసుకున్నారు. ఆనందంగా గడిపారు. చదువుకునే సమయంలో విధంగా అటెండెన్స్ చెప్పారు. ఉపాధ్యాయులు టీఎస్‌కే దుర్గాప్రసాద్, కె.వెంకట్రావు, ఎస్.దైవాశీర్వాదం, టీవీ నాగరత్నంలను సత్కరించారు. అలాగే పాఠశాలకు రూ.70 వేలు విలువైన సౌండ్‌సిస్టమ్, 40 కుర్చీలను బహూకరించారు.

గెలుపోటములను క్రీడాస్ఫూర్తితో తీసుకోవాలి

- ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు
- లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో క్రీడా పరికరాల అందజేత

కొవ్వూరు, జూన్ 16: క్రీడాకారులు గెలుపు, ఓటములను క్రీడాస్ఫూర్తితో తీసుకోవాలని ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం మండలంలోని ఆరికిరేవుల వేంకటేశ్వరస్వామి ఆలయంలో సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ద్విసభ్య కమిటీ సభ్యులు జొన్నలగడ్డ సుబ్బరాయచౌదరి, గూడా ప్రసాద్ సహకారంతో దేవాలయంలో అన్నదాన మండపానికి 10 స్టీలు టేబుల్స్, క్రీడాకారులకు వాలీబాల్ నెట్, బాల్స్, క్రీడా దుస్తులు పంపిణీ చేశారు. ఎమ్మెల్యే ముప్పిడి ముఖ్య అతిథిగా విచ్చేసి టేబుల్స్‌ను ఆలయ కమిటీ సభ్యులు చావా శ్రీనివాసరావు, యనమదల రామారావులకు, వాలీబాల్ కిట్లు, దుస్తులు క్రీడాకారులకు అందజేశారు. అలాగే కుమారదేవంలో గండిపోచమ్మ ఆలయంలో ఈవో వేగ్నేశ్న ఆంజనేయరాజు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే ముప్పిడి, ద్విసభ్య కమిటీ సభ్యులు జొన్నలగడ్డ సుబ్బరాయచౌదరి, కంఠమణి రామకృష్ణారావు పూజా కార్యక్రమాలు నిర్వహించి, కొబ్బరికాయలు కొట్టి మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా వేదాశీర్వచనం అందించి, సత్కరించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో మొక్కలు నాటారు. కార్యక్రమాల్లో కె.వెంకట్రావు, పెనుమాక జయరాజు, ఉప్పులూరి రామకృష్ణ, మూరుగుపల్లి వెంకటేశ్వరరావు, మద్దిపాటి సత్యనారాయణ, సూరపనేని చిన్ని, సూర్యదేవర రంజిత్, పొట్రు శ్రీనివాసరావు, వట్టికూటి వెంకటేశ్వరరావు, మద్దిపట్ల శివరామకృష్ణ, ఎంపీపీ కాకర్ల నారాయుడు, నామాన పరమేశ్వరరావు, గొరిజాల సురేష్ తదితరులు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా కొవ్వూరులోని టీడీపీ కార్యాలయంలో ఎమ్మెల్యే ముప్పిడిని భవన నిర్మాణ కార్మికులు మర్యాద పూర్వకంగా కలిసి అభినందించారు. ఈ సందర్భంగా భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎమ్.సుందరబాబు మాట్లాడుతూ ఇసుక పాలసీని అందరికీ అందుబాటులో తీసుకురావాలని భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ జాతీయ చట్టం బోర్డును పునరుద్ధరించి, కార్మికులకు భరోసా కల్పించాలన్నారు. ముప్పిడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ త్వరలో జరిగే అసెంబ్లీ సమావేశాల్లో నిర్మాణరంగా కార్మికుల సమస్యలపై చర్చించి చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో మైగాపుల నాగేశ్వరరావు, వల్లేపల్లి నర్సింహమూర్తి, మద్దుకూరి దొరయ్య, జొన్నల రాంబాబు, మాణిరెడ్డి హరిబాబు, రేఖా నాగేశ్వరరావు పాల్గొన్నారు.



చాగల్లు: చిక్కాలలో విజయోత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే ముప్పిడి

చిక్కాలలో కూటమి విజయోత్సవాలు

చాగల్లు, జూన్ 16: కొవ్వూరు ఎమ్మెల్యేగా ముప్పిడి వెంకటేశ్వరరావు విజయం సాధించిన సందర్భంగా మండలంలోని చిక్కాల, చిక్కాలపాలెం గ్రామాల్లో విజయోత్సవాలు నిర్వహించారు. ప్రత్యేక వాహనంలో ఎమ్మెల్యే ముప్పిడి, కూటమి నాయకులు ప్రజలకు అభివాదం చేస్తూ ఊరేగారు. ఈ సందర్భంగా కేక్ కటింగ్ చేసి స్వీట్లు పంచారు. విజయానికి సహకరించిన అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే టీవీ రామారావు, టీడీపీ నాయకులు ఆళ్ల హరిబాబు, నాదెళ్ల శ్రీరామ్‌చౌదరి, కరుటూరి సతీష్, వై.అబ్బులు చౌదరి, చిటికెన పెంటారావు, కె.రామ్మోరి, బూరుగుపల్లి వీరరాఘవులు, కేవీకే రంగారావు, జనసేన నాయకుడు కొప్పాక విజయకుమార్ పాల్గొన్నారు.

45 ఏళ్ల తర్వాత కలిశారు..

నెలటూరులో పూర్వ విద్యార్థుల సమ్మేళనం



చాగల్లు జడ్పీ హైస్కూల్ 1977-78 బ్యాచ్ పదో తరగతి విద్యార్థులు

చాగల్లు, జూన్ 16 స్థానిక జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో 1977-78 విద్యాసంవత్సరంలో పదో తరగతి చదువుకున్న విద్యార్థుల సమ్మేళనం ఆదివారం మండలంలోని నెలటూరు సీతారామస్వామి కల్యాణ మండపంలో జరిగింది. మిత్రుల ఆత్మీయ పలకరింపులు, కుశల ప్రశ్నలు, నాటి అల్లరి చేష్టలను మధుర క్షణాలను గుర్తుచేసుకుంటూ ఆనందంగా గడిపారు. ఆనాటి గురువులు మాజీ మంత్రి కారుపాటి వివేకానంద, టి.నాగేశ్వరరావు, విజయలక్ష్మి, పి.కృష్ణమూర్తి, సీహెచ్ రత్నబాలలను ఘనంగా సన్మానించి జ్ఞాపికలను అందజేశారు.

రైతుల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం

పైడిమెట్ట ఎత్తిపోతల పథకం నుంచి సాగునీరు విడుదల

తాళ్లపూడి, జూన్ 16: రైతుల అభివృద్ధే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని టీడీపీ నాయకుడు అల్లూరి విక్రమాదిత్య అన్నారు. మండలంలోని పైడిమెట్ట ఎత్తిపోతల పథకంలో ఆదివారం మోటార్లను ఆన్‌చేసి సాగునీరు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వాలు రైతు శ్రేయస్సును పక్కన పెట్టాయన్నారు. ఎత్తిపోతల పథకం అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. రైతు ముల్లపూడి రామచంద్రం మాట్లాడుతూ ఆయకట్టు పరిధిలోని రైతులు నీటితీరువా బకాయిలు సకాలంలో చెల్లిస్తే స్కీము ఎటువంటి ఇబ్బంది లేకుండా నడుస్తుందన్నారు. కార్యక్రమంలో కాకర్ల వెంకటేశ్వరరావు, జీవీ ప్రసాద్, కూచిపూడి హనుమంతరావు, కె.మోహన్, సత్యేంద్ర, గణేష్, భరత్, రమేష్, అబ్బులు, రాఘవ, రఘు పాల్గొన్నారు.

ఫాదర్స్ డే వేడుకలు

ఉండ్రాజవరం/నిడదవోలు, జూన్ 16: నిడదవోలులోని మానసిక దివ్యాంగుల పాఠశాలలో పిల్లలకు రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో పలకలు, చాక్‌లెట్స్, నిత్యావసర వస్తువులు, కిరాణా సామగ్రి పంపిణీ చేశారు. ఫాదర్స్ డే సందర్భంగా జరిగిన ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు కీర్తిఆంజనేయులు, నాయకులు జి.కుమార్, జి. శివకుమార్, జి.రామారావు, పి.సుబ్రహ్మణ్య శర్మ, ఎ.రామచంద్రరావు, వై.రామకృష్ణ, జి.శ్రీనివాస్ పాల్గొన్నారు. అలాగే రోటరీ క్లబ్ సెంట్రల్ ప్రెసిడెంట్ బొల్లా శ్రీనివాస్‌గౌడ్ ఆధ్వర్యంలో గణేష్ చౌక్ వద్ద ప్రజలకు మజ్జిగ వితరణ చేశారు.

ఎంపీని కలిసిన మాజీ ఎమ్మెల్యే శేషారావు

ఉండ్రాజవరం/నిడదవోలు, జూన్ 16: రాజమహేంద్రవరం ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరిని ఆదివారం మాజీ ఎమ్మెల్యే బూరుగుపల్లి శేషారావు రాజమహేంద్రవరంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. నియోజవర్గ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు సింహాద్రి రామకృష్ణ, బూరుగుపల్లి అచ్యుతరామారావు, చిట్టూరి సూర్యనారాయణ, కారింకి సాయిబాబా తదితరులు పాల్గొన్నారు.



ఎంపీ పురందేశ్వరికి పండ్లు అందజేస్తున్న శేషారావు

ముగిసిన ముత్యాలమ్మ జాతర



అమ్మవారిని దర్శించుకుంటున్న సువర్ణరాజు

దేవరపల్లి, జూన్ 16: మండలంలోని బంధపురంలో ముత్యాలమ్మ జాతర 15 రోజుల నుంచి ఘనంగా నిర్వహిస్తున్నారు. జాతర ముగింపు సందర్భంగా ఆదివారం గ్రామస్థులందరూ అమ్మవారికి నైవేద్యాలు సమర్పించి మొక్కుబడులు తీర్చుకున్నారు. జాతర సందర్భంగా గ్రామమంతా చుట్టాలు, బంధువులతో కిటకిటలాడింది. ముత్యాలమ్మను జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జి సువర్ణరాజు, జిల్లా కార్యదర్శులు కృష్ణారావు, సత్యనారాయణ, నాయకులు బాలం బాబీ, బాలం వెంకటసుబ్బారావు తదితరులు దర్శించుకున్నారు.

సత్యదేవుడి దేవేరికి వజ్రకిరీటం!

- స్వామి,అమ్మవార్లకు వజ్ర కర్ణాభరణాలు సిద్ధం
- శ్రావణమాసంలో సమర్పించాలని నిర్ణయం
- కిలో బంగారం, 130 క్యారెట్ల వజ్రాలతో తయారీ





అన్నవరం, జూన్ 16: కలియుగదైవం అన్నవరం సత్యదేవుడు పర్వదినాలు మినహా నిత్యం వజ్రకిరీటంతో భక్తులకు దర్శనమిస్తుండగా త్వరలో దేవేరి అనంతలక్ష్మి అమ్మవారు వజ్రకిరీట అలంకారంలో భక్తులను అనుగ్రహించనున్నారు. పూర్వపు ట్రస్టీ, దేవస్థానం డోనార్ అయిన లలిత రైస్ ఇండస్ట్రీస్ అధినేతల్లో ఒకరైన మట్టే సత్యప్రసాద్ దీనిని అమ్మవారికి చేయించారు. ఈమేరకు ఆదివారం ఆయన ఈవో రామచంద్రమోహన్‌ను కలిసి చర్చించారు. కంచి పీఠాధిపతి విజయేంద్ర సరస్వతీ స్వామీజీ సూచనలతో శ్రావణమాసంలో అందజేయనున్నట్లు ఈవోకు తెలిపారు. సుమారు కేజీ బంగారం, 130క్యారెట్ల వజ్రాలతో వీటిని తయారుచేయించినట్టు దాత తెలిపారు. అమ్మవారి వజ్రకిరీటం, స్వామి, అమ్మవార్ల వజ్ర కర్ణాభరణాలకు సుమారు రూ.2 కోట్లు వ్యయమవుతుందని అంచనావేశారు. ప్రస్తుతం స్వామివారికి అలంకరిస్తున్న వజ్రకిరీటం రెండేళ్లక్రితం మట్టే సత్యప్రసాద్ చేయించిన సంగతి విదితమే. ఆయనవెంట మట్టే ఆదిశంకర్ తదితరులున్నారు.

సినిమా గైడ్

కొవ్వూరు	
యువరాజ్‌మాల్ వై.స్క్రీన్ 1	మనమే
వై.స్క్రీన్ 2	మహారాజ
దేవిశ్రీ(గాయత్రి)	హరోంహర
అనన్య	తమ్ముడు
నిడదవోలు	
వీ మ్యాక్స్	గ్యాంగ్ ఆఫ్ గోదావరి
రాధాకృష్ణ	భజే వాయువేగం
శ్రీగణపతి	మనమే
దేవరపల్లి	
శ్రీరామ్ సినీ మ్యాక్స్	మనమే
శ్రీరామ్ సినీ మ్యాక్స్	మనమే
నల్లజర్ల	
శ్రీలక్ష్మి మల్టీప్లెక్స్ స్క్రీన్ 1	గంగం గణేశా
స్క్రీన్ 2	---
శ్రీనివాస	---